
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 06, మే 2023 16 పేజీలు

# మట్టపల్లికి పోటెత్తిన భక్తులు



2 లో..



- కన్నుల పండువగా నృసింహుని తిరుకళ్యాణ మహోత్సవం
- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు
- కళ్యాణానికి తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**మఠంపల్లి మే 5 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల నడుమ కన్నుల పండువగా నిర్వహించారు. ముందుగా శ్రీస్వామివార్ల శ్రీలక్ష్మిఅమ్మవార్ల (మధుపర్కపూజ)ఎదుర్కోళ్ల మహోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. గురువారం అర్ధరాత్రి 12 గంటలకు స్వామివార్ల తిరుకళ్యాణ మహోత్సవ (తలం బ్రాల) కార్యక్రమం ప్రారంభమైంది. కళ్యాణ యాజ్ఞీకుల నిర్వాహకులు బొర్రా వెరెంకట వాసుదేవాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్ర పఠనంతో సమస్త మంగళవాయిద్యాలతో కళ్యాణ మండపం వరకు ఊరేగింపు కార్యక్రమం జరిగింది.**

కళ్యాణానికి బ్రహ్మశ్రీ సోమయాజుల లక్ష్మీనర సింహమూర్తి, శ్రీకొడవగంటి శ్రీనాధశర్మ, మహదేవశర్మ (సంస్కృత సోదరులు) ప్రత్యక్ష వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తుల నడుమ కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. శుక్రవారం ఉదయం



2 లో..

# కార్యదర్శుల సమ్మెతో.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

నడిగూడెం, ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 8వ రోజుకు చేరింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సర్వీస్ క్రమబద్ధీరణ జరగలేదు. ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి అయినప్పటికీ ప్రభుత్వ హామీ మేరకు సర్వీస్ క్రమబద్ధీకరణ చేస్తున్నట్లు జీవో జారీ చేయకపోవడంతో ఏప్రిల్ 28న కార్యదర్శులు నిరవధిక సమ్మెకు దిగిన సంగతి తెలిసిందే. సమ్మెలో భాగంగా రోజుకొక కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లో వారు

- 8వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె
- తీపి కబురు కోసం ఎదురుచూస్తున్న కార్యదర్శులు
- సర్వీస్ క్రమబద్ధీకరణపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- సమ్మెతో ఇబ్బందులు పడుతున్న జనం



మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి పనులు

## త్వరితగతిన పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

మన ఊరు మన బడి, మనబస్తీ మన బడి కార్యక్రమంలో మొదటి విడత చేపట్టిన పాఠశాలల్లో మే నెలాఖరు లోగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తాతో కలిసి పి.ఆర్ అండ్ బి, ఆర్‌డబ్ల్యూఎస్, విద్య, మౌళిక వసతులు శాఖ ఈఈలు, డిఈలు,

2లో...




16లో...

## చింతపల్లి తహసీల్దార్ మాయాజాలం

- నాలా భూములను అగ్రికల్చర్ భూమిగా మార్చిన వైనం
- రియల్టర్లకు అడ్డాగా మారిన చింతపల్లి రెవెన్యూ కార్యాలయం

# ధాన్యం కొనుగోళ్లలో.. మిల్లర్ల కొర్రీలు

**శాలిగౌరారం, ప్రభాతవార్త ; ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం అమ్మడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో రాశులు పోసి నెలలు గడుస్తున్నా కాంటాలు పూర్తికాక కాంటా చేసిన ధాన్యం మిల్లులకు తరలింపులో జాప్యం అవుతుండడం.. ఇటీవల ఆకాల వర్షంతో ధాన్యం తడిసి తేమ శాతం పెరగడం.. రంగు మారడం.. అధికారుల అలసత్వం, మిల్లర్ల కొర్రీలు కలిపి కొనుగోళ్ల ప్రక్రియ నత్తనడకగా కొనసాగుతందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కొనుగోళ్ల కేంద్రాల వద్ద కుప్పలతో నిండిపోయాయి.**

- పలు చోట్ల పైసలు ఇస్తేనే కాంటా వేస్తున్న హమాలీలు
- సమయానికి రాని లారీలు
- తిర్మలరాయినిగూడెంలో పేరుకుపోయిన వడ్ల రాశులు



2 లో..

# మట్టపల్లికి పోటెత్తిన భక్తులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆలయంలో సుప్రభాతసేవ, సంకీర్తనము, ద్రవిడ ప్రబంధన సేవాకాలం, మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలతో అభిషేకం, గరుడవాహన సేవ, శ్రీనృసింహోపాసనం, శ్రీహరి మహిళ కళాకారుల సేవాసంస్థ తిరుపతి వారిచే ఆ లయప్రాంగణంలో భక్తి సంగీతం, హరికథ, రుక్మిణి కళ్యాణం, భక్తివిభావరి కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యా హ్నం ఆలయంలో నీరాజన మంత్రపుష్పాలు, మహానివేదన, తీర్థప్రసాద వినియోగం, శ్రీస్వామివారి రథోత్స వ కార్యక్రమం తదితర కార్యక్రమాలు జరిగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయపాలకవర్గం వారు క్యూలైన్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం, అల్పాహారం, మహిళలకు స్నానపు గదుల ఏర్పాటు, ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ కులాలకు చెందిన అన్నదాన సత్రాలలో ఆయా కులాల కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల కోలాహలంతో మట్టపల్లి దేవాలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసువారు బందోబస్తు ఏర్పాటు చేశారు. కళ్యాణానికి వచ్చే భక్తులకు ఆర్టీసి వారు కోదాడ, మిర్యాలగూడ, ఆంధ్రా ప్రాంతాల నుండి, దాచేపల్లి డిపోనుండి ప్రతి అర్ధగంటకు బస్ సౌకర్యం ఏర్పాటు చేశారు. వివిధ సిమెంట్ పరిశ్రమలకు చెందిన యాజమాన్యం వారు కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, అల్పాహారం ఏర్పాటు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావులు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో భక్తి విభావరి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.

# కార్యదర్శుల సమ్మెతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆదేశాల మేరకు గ్రామాల్లో పనులు ముందుకు సాగాలని, పర్యవేక్షించేందుకు ప్రత్యామ్నాయంగా పలువురు అధికారులను గ్రామాలకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేసే ఎంపీడీవోలు, ఎంపీవోలు, సూపరింటెండెంట్‌లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు, టైపిస్టులు, రెగ్యులర్ పంచాయితీ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పనులు కొనసాగించాలని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారు. ఆయా మండలాల్లో ఎంపీడీవోలు, ఎంపీవోలు లిఖితపూర్వకంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఎవరెవరు ఏ ఏ గ్రామాలకు ఇంచార్జి పంచాయితీ కార్యదర్శులుగా బాధ్యతలు నిర్వహించాలో ఆర్డర్స్‌లో పేర్కొన్నారు. రెండు రోజుల నుండి వారు ఉదయాన్నే గ్రామాలకు చేరుకుని ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. పారిశుధ్య, ఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తున్నారు. జాబ్‌చార్టు ప్రకారం పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో సుమారు 50 రకాల విధులను నిర్వహిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి ఇంచార్జి బాధ్యతలను అప్పగించగా వారు గ్రామాల్లో పనులు పర్యవేక్షించి అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి కార్యాలయ పనులు నిర్వహించాల్సి ఉంటుంది. దీంతో వారికి భారమవుతుంది. గ్రామాల్లో పనులు ఆశించిన స్థాయిలో పూర్తి కావడం కష్టసాధ్యం. పంచాయితీ కార్యదర్శులు అయితే ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాల్లోనే ఉండి పనులు పర్యవేక్షిస్తూ పరిష్కారానికి చొరవ చూపుతారు. తాత్కాలికంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆశించిన ప్రయోజనం కలగడం లేదు. రాష్ట్రంలో 9355 మంది జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు. వీరంతా నిరవధిక సమ్మె చేస్తున్నారు. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయితీల్లో పంచాయితీరాజ్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి ఇంచార్జి కార్యదర్శుల బాధ్యతలు అప్పగిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో నిరవధిక సమ్మె ఇప్పట్లో ముగుస్తుందా అనే సందేహం వ్యక్తమవుతుంది. గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సమస్యలు పరిష్కారం అవుతాయా అనేది జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు ప్రశ్నార్థకంగా మిగిలింది. గతంలో ఆర్‌టిసి కార్మికులు, విఆర్‌వోలు, విఆర్‌ఎలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు సమ్మెలు, దీక్షలు చేపట్టి చివరకు విరమించుకున్నారు. సంవత్సరం తరువాత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను తిరిగి విధుల్లోకి తీసుకుంది. విఆర్‌వోలను ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేశారు. విఆర్‌ఎల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు. పరిస్థితులను గమనిస్తే జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్య కూడా ఏ మేరకు పరిష్కారం అవుతుందో వేచి చూడాలి. కార్యదర్శుల సమ్మెను నీరుగార్చేందుకే ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందని పలువురు కార్యదర్శులు అభిప్రాయపడుతున్నారు. వారి న్యాయమైన కోరికలు పరిగణనలోకి తీసుకుని పరిష్కరించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం ఎంత మేరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. వారి నిరవధిక సమ్మెకు పలు రాజకీయ పక్షాల నాయకులు మద్దతు ప్రకటిస్తున్నారు. సర్వీస్ క్రమబద్దీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. పార్టీల నాయకులు సమ్మె శిబిరాలను సందర్శించి కార్యదర్శులకు ధైర్యం చెబుతున్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. వారం రోజులుగా పర్యవేక్షణ కొరవడింది. పన్నుల వసూళ్ల అంతంత మాత్రంగా సాగుతున్నాయి. వృద్ధులకు ఆసరా పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉంది. కార్యదర్శుల వేలిముద్రల ద్వారానే ఫించన్లు పంపిణీ చేస్తున్నారు. సమ్మె చేస్తుండడంతో కొంత మేరకు ఇబ్బంది జరుగుతుంది. వివాహ, జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ కార్యదర్శులే చేయాల్సి ఉంది. నర్సరీల నిర్వహణ బాధ్యత కార్యదర్శులదే. వీటితో పాటు మరెన్నో పనులు పూర్తి స్థాయిలో ముందుకు సాగడం లేదు. ఇంచార్జిలను నియమించినప్పటికీ అంతంత మాత్రంగానే సేవలు అందుతున్నాయని పలువురు గ్రామస్తులు అంటున్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించి సమ్మె విరమించేందుకు చర్యలు తీసుకోవాలని పలు రాజకీయ పక్షాల నాయకులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించడమే లక్ష్యం..

**-బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తాం..**

**-బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నర్సింగరావు**

**-సింగరేణి విశ్రాంత ఉన్నతాధికారి కొమ్మిడి భూమారెడ్డి**



**కాటారం, మే 5, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ బిఆర్ఎస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని రిటైర్డ్ డిఎస్‌పి, బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నర్సింగరావు, సింగరేణి విశ్రాంత ఉన్నతాధికారి కొమ్మిడి భూమారెడ్డి అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని బొమ్మ మల్లారెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించడం తథ్యం అని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున అధిష్టానం ఎవరిని నియమించిన కానీ పార్టీ ఆదేశానుసారం ప్రచారం నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. బిఆర్ఎస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా తాను స్వయంగా క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చానని భూమారెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సారథ్యంలో వారి ఆదేశాల మేరకు పార్టీ పటిష్టత కోసం కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సిఎం కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. సచివాలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారని, కేసిఆర్ ఎంతో ఆలోచన విధంగా దేశంలోనే నంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి ఒక గుర్తింపు తెచ్చారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కేసిఆర్‌ను దేశానికి ప్రధానిగా, రాష్ట్రంలో కేటిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తమ అభిమతమని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. తాము ఎవరికి కూడా పోటీ కాదని, బిఆర్ఎస్ పార్టీ పటిష్ట పరుచడమే తమ లక్ష్యంగా వారు పేర్కొన్నారు. మంథని నియోజకవర్గం ఒకప్పుడు 7మండలాలుగా విస్తరించి ఉండేదని సిఎం కేసిఆర్ కృషి వల్ల అందరికీ పారదర్శక పాలన లభించాలని నియోజకవర్గంలో మరో రెండు మండలాలను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా జిల్లాలను ఏర్పాటు చేసి జిల్లాకేంద్రాలను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి సమస్యలను త్వరితగతిన పరిష్కరమయ్యే చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో కాళేశ్వరంలాంటి అతిపెద్ద ప్రాజెక్టులు నిర్మించి ఈప్రాంత అభివృద్ధికి సిఎం కేసిఆర్ పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరుగాలంటే బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించి విజయఢంకా మోగించాలని, ఇందుకుగాను ప్రతిఒక వర్గం పార్టీకు కృషి చేయాలని అన్నారు. ఈసమావేశంలో వారితో పాటు కమాన్‌పూర్ మాజీ ఎంపిపి మల్యాల రాంచంద్ర గౌడ్, మండల నాయకులు బొమ్మ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు కొర్రీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

పలు చోట్ల హమాలీలు, లారీ డ్రైవర్ల వసూళ్ల పర్వంతో కాంటాల్లో జాప్యం జరుగుతుంది. మండలంలోని తిర్మలరాయినిగూడెంలో 15 రోజుల క్రితం పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రెండు రోజులు కొనుగోలు చేసి వదిలేసారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణారెడ్డి తనిఖీల బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ కొనుగోళ్ల ఎగుమతి దిగుమతిలో వేగం పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. కానీ అకాల వర్షాలు రైతులను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. జిల్లాలో మొత్తం 346 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 169 ఐకెపి కేంద్రాలు, 174 పిఏసిఎస్, 3 ఎఫ్‌పిఒ కేంద్రాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 14 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి వచ్చింది. జిల్లా వ్యాప్తంగా 109 మిల్లులకు సిఎంఆర్‌కు కేటాయించారు. ఇప్పటి వరకు 33570 మంది రైతుల వద్ద 2.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఇంకా సుమారు 5.42 లక్షల మెట్రిక్ ధాన్యం నిల్వ ఉందని తెలిపారు. రైతుల నుంచి ప్రతి గింజ కొనుగోలు చేస్తామని జిల్లా అధికారులు చెబుతున్నారు.

# మన ఊరు మన బడి, మనబస్తీ మన బడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి కార్యక్రమం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత ఎంపిక చేసిన 517 పాఠశాలల్లో 32 పాఠశాలలు మాత్రమే పనులు పూర్తి చేసి ప్రారంభించడం జరిగిందని చిన్న చిన్న పనులు పెండింగ్ ఉంటే త్వరగాపూర్తి చేసి ప్రజా ప్రతినిధులను సంప్రదించి మిగితా పాఠశాలలు అన్ని కూడా ప్రారంభించాలని అన్నారు. మండలాల వారీగా జిల్లా కలెక్టర్ పనులు సమీక్షించి ఆయా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 30 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నట్లు, పెయింటింగ్ పనులు పూర్తి చేసి పాఠశాలలు ప్రారంభించాలన్నారు. కొన్ని పాఠశాలలో మొదలు పెట్టిన పనులు పురోగతి లేదని, వెంటనే ప్రతి పాఠశాలలో ప్రతి రోజు పనులు జరగాలని ఆదేశించారు. రూ. 30లక్షలలోపు పనులు పాఠశాల యాజమాన్య కమిటీలు త్వరగా పూర్తి చేయాలని రూ. 30లక్షలకు పైబడి ఉన్న పనులు టెండర్ పూర్తి కానివి వుంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈజిఎస్ కాంపోనెంట్ కింద చేపట్టిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**

**తిప్పర్తి, మే 05, ప్రభాతవార్త:**



తిప్పర్తి మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిమాణం ఎంత వుంది ఎంత పరిమాణ లో కొనుగోలు చేశారు. ట్యాబ్ ఎంట్రీ, చెల్లింపులు అడిగి తెలుసుకున్నారు. లారీలు వస్తున్నాయా విషయాలు నిర్వాహకులను అడిగారు. లారీలు వస్తున్నాయని నిన్న 10 లారీలు వచ్చాయి, ఈరోజు కూడా 6లారీలు వచ్చాయి. ఇంకా 4 లారీలు కూడా పంపిస్తున్నట్లు తెలిపారు. తేమశాతం, నాణ్యత ప్రమాణాలు పరిశీలించి ధాన్యం తూకం వేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఏ. దుప్పలపల్లిలో సాయి వెంకటేశ్వర రైస్‌మిల్లును కూడా తనిఖీ చేశారు. సెంటర్ నుండి రవాణా చేసిన ధాన్యం అన్‌లోడింగ్ పరిశీలించారు. అన్ లోడింగ్ పాయింట్ అధనంగా ఏర్పాటు చేసి హమాలీలను పెంచి ధాన్యం త్వరితంగా అన్‌లోడింగ్ చేసుకోవాలని మిల్లు యజమానిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల డి.యం. నాగేశ్వర్‌రావు, ఇంచార్జి సహకార అధికారి శ్రీనివాస్, తహశీల్దార్ కృష్ణయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

కోదాడ రూరల్, మే 5 (ప్రభాతవార్త)

కోదాడ పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 10, 11 వార్డులల్లో ప్రజల రాకపోకల సౌకర్యార్థం కాలువలపై రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కల్వర్టు బ్రిడ్జిని, రూ. 13 లక్షల వ్యయంతో బస్తీ దవాఖానాను ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం 8వ వార్డులో రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన కోదాడ అర్బన్ మెగా పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీల కతీతమైన అభివృద్ధినే ఎజెండాగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో సాగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. 2018కు ముందు, ప్రస్తుతం కోదాడలో ఉన్న పరిస్థితులపై ప్రజలు ఆలోచించాలని కోరారు. కోదాడను నందనవనంగా మార్చడమే తన లక్ష్యమన్నారు. ప్రజలందరికీ



ఉపయోగపడే విధంగా అర్బన్ మోడల్ పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. పట్టణాలకు నూతన హంగులు వస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి - సంక్షేమ పథకాలను రెండు కళ్లలాగా చూస్తుందన్నారు. కోట్లాది రూపాయల నిధులతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానాలను, పల్లె దవాఖానాలను నిర్మిస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. అనంతరం ఆయా వార్డుల్లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఆర్డీవో కిషోర్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస శర్మ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, నాయకులు సత్యబాబు, అల్తాఫ్ హుస్సేన్, అనంతు సైదయ్య, కౌన్సిలర్లు మామిడి పద్మావతి, రమణనాయక్, కందుల చంద్రశేఖర్, మదార్, సాదిక్, ఖాజా, స్వామినాయక్, అనంతారావు బ్రహ్మం, మామిడి రామారావు, బెజవాడ శ్రవణ్, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుండెల సూర్యనారాయణ యాదవ్, సంపేట ఉపేందర్, తుమ్మలపల్లి భాస్కర్, గంధం పాండు, పసుపులేటి రామారావు, తాజ్, రహీం, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

కోదాడ రూరల్, మే 5 (ప్రభాతవార్త)



మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత హస్త కళా వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన, హస్త కళామేళాను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత, హస్త కళా నైపుణ్యానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఆ కళను అంతరించిపోకుండా చేనేతకు చేయూతను అందించి ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం నిర్వాహకులు లక్ష్మణ్, కార్తిక్‌లు మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 17వ తారీకు వరకు అమ్మకం, ప్రదర్శన అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, కోట మధు, షేక్ మదార్, ఖాజా మొహినుద్దీన్, శ్రావణ్, అనంతారావు బ్రహ్మం, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు వినిపించేందుకు ప్రియాంక గాంధీ సభ

కోదాడ టౌన్, మే 5 (ప్రభాతవార్త)

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో పూర్తిగా విఫలమయ్యాయని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానుప్రకాష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 8న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో యువతకు భరోసా కల్పించేందుకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరవుతున్న నిరుద్యోగ నిరసన సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నిరుద్యోగులు, యువత అధిక సంఖ్యలో



తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తొమ్మిదేళ్ల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలు ఆగమయ్యాయన్నారు. ప్రభుత్వాల తీరుతో ఉద్యోగాలు రావని నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, పాలూరి సత్య నారాయణ, యడవల్లి బాల్‌రెడ్డి, షాబుద్దీన్, రేవూరి వెంకటాచారి, మాతంగి బసవయ్య, సైదిబాబు, శ్రీను, కంభంపాటి శ్రీను, సులోచనరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన సభను విజయవంతం చేయాలి

నడిగూడెం, మే 5 (ప్రభాతవార్త)

ఈ నెల 8న హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే నిరుద్యోగ నిరసన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ కోరారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పించేందుకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఈ సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ సభను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఇంటికొక ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందన్నారు. గ్రూప్స్ పేపర్ల లీకేజీతో లక్షలాది మంది నిరుద్యోగులు నష్టపోయారన్నారు. నిరుద్యోగుల సమస్యలు వినిపించేందుకే సభను నిర్వహిస్తున్నందున యువత అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

మునగాల, మే 5 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ శాఖమూడి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రమణాచార్యులు వేదమంత్రోచ్ఛల మధ్య ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు, ఊరేగింపు చేపట్టారు. అనంతరం తీర్థప్రసాదాల వినియోగం చేపట్టారు. దాతలు కోదాటి రమణారావు, కాపర్తి మణికంఠకుమార్‌ల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి, ఎంపిటిసి యలకా బిందు నరేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎలకా లక్ష్మారెడ్డి, సైదులు, ముత్యాలమ్మ, గ్రామ పెద్దలు శాఖమూడి సత్యనారాయణ, ఆరె కృష్ణారెడ్డి, నల్లపాటి పూర్ణచందర్‌రావు, కోదాటి ప్రదీప్, షేక్ సైదా, సంజీవరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# దేశం గర్వించేలా తెలంగాణలో సంక్షేమ పథకాలు

కోదాడ రూరల్, మే 5 (ప్రభాతవార్త)

యావత్ దేశం గర్వించేలా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఎంపిపి చింత కవితరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానమని, కంటి చూపు లేనిదే ఏమీ చేయలేమన్నారు. కంటి సమస్యలతో ఆర్థిక ఇబ్బందులతో ప్రజలు పడుతున్న అవస్థలు గుర్తించి ముందు చూపుతో కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాలకు అండగా నేనున్నానంటూ అన్ని రకాలుగా అందదండలు అందిస్తూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలన సాగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి శేషు, సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు, ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, వార్డు



సభ్యులు అబ్దుల్ నబి, చాప తిరుపతయ్య, శిరంశెట్టి బాబూరావు, శెట్టి రామారావు, రెడ్డిపూడి అనంతరామయ్య, ఇంచార్జి కార్యదర్శి రవినాయక్, ఎఎన్ఎంలు, అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మెకు సంఘీభావం తెలిపిన డివైఎఫ్ఐ

నడిగూడెం, మే 5 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన నడిగూడెంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శుక్రవారం 8వ రోజుకు చేరింది. డివైఎఫ్ఐ నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం సంఘ నాయకులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం సరైంది కాదన్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. వారి సమ్మెకు పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కాసాని రాంబాబు, కళ్యాణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల విందుగా సీతారామచంద్రస్వామి కళ్యాణం

నడిగూడెం, మే 5 (ప్రభాతవార్త)

మండలంలోని రత్నవరం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ముగిశాయి. మూడు రోజుల పాటు వేడుకలను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ముగింపు రోజున సీతారాముల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నుల విందుగా తిలకించి భగవంతుని కృపకు పాత్రులయ్యారు. భక్తులు కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## నిస్వార్థ సేవే జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ లక్ష్యం

హుజూర్‌నగర్‌టౌన్ మే 5 ప్రభాతవార్త



జనని చిల్డ్రన్స్ ట్రస్ట్‌వారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అనాథలకు, పిల్లలకు తమ ట్రస్ట్ తరపున నిస్వార్థంగా సేవా కార్య క్రమాలు చేయడమే తమ లక్ష్యమని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి, ఉపాధ్యక్షురాలు మేరే జ్యోతి, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి బాబూ రావులు తెలిపారు. శుక్రవారం ట్రస్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హాస్పటల్‌లో రోగులకు, బాలింతలకు, పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ట్రస్ట్ సేవలు నేటి నుంచి పిల్లలకు అందుబాటులో ఉంటాయని, నిస్వార్థ సేవ లక్ష్యంగా మానవసేవే మాధవసేవ అనే ధృక్పధంతో తమ సేవలు నిర్వర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ కరుణాకర్, డాక్టర్ నక్క రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

తిరుమలగిరి 05 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత అధ్యక్షత వహించారు. వేసవికాలం సమీపించి నందున గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూడాలన్నారు. మండలం లోని ప్రతి గ్రామాల్లో ఏలాంటి నీటి సమస్య వచ్చిన వెంటనే పరిష్క రించాలని ఎంపిపి స్నేహలత తెలిపారు. గత మూడుం నెలల సమా చారాన్ని వివిధ శాఖల అధికారుల ద్వారా వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, జడ్పీటిసి దూపటి అంజలి, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఎంపిఓ మారయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి మండల అధ్యక్షునిగా కృష్ణ

తిరుమలగిరి 05 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల బిఎస్‌పి పార్టీ మండల అధ్యక్షునిగా మల్లేపాక కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కృష్ణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జి చింతలకుంట్ల చింతయ్య, కార్యదర్శి రాంబాబు, నాగరాజు, సుధాకర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉన్న నమ్మకంతో నాకు అధ్యక్ష పదవి ఇచ్చినందుకు మండల బిఎస్‌పి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల బహూకరణ

తిరుమలగిరి 05 ప్రభాతవార్త



తిరుమలగిరి పాత గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపాన గ్రామీణ వైద్యుడు ఆలేటి శంకర్ సహకారంతో సిమెంట్ బెంచీలు వేయించడం జరిగిందన్నారు. ప్రజల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రన్‌గౌడ్, క్యాదర్శి అయిత శ్రీనివాస్, సభ్యులు కందుకూరి లక్ష్మయ్య, కాళియ, పద్మారెడ్డి, శంకర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అన్నమయ్య జయంతి మహోత్సవం

నేరేడుచర్లటౌన్ మే 5 ప్రభాతవార్త



తొలి తెలుగు వాగ్గేయకారుడు, సమతావాది, శ్రీవెంకటేశ్వర సంకీర్తన ప్రవరుణుడు తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి మహోత్సవాన్ని శుక్రవారం నేరేడుచర్లలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నమయ్య భావవాహిని ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమాచార్యులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం శ్రీలక్ష్మీగణపతి క్లాసికల్ నాదస్వర బృందం కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగులో మొదటిసారిగా పద కవితలను రచించి 32వేల సంకీర్తనలు రచించడమే గాకుండా గానం కూడా చేసి తొలి వాగ్గేయకారుడిగా నిలిచారని, జానపదులు పాడుకునే రాగాలతో, సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా భక్తిని జోడించి సమతను బోధించారన్నారు. తెలుగు భాషకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, అన్నమయ్య భావవాహిని ప్రతి నిధులు బట్టు మధు, కందిబండ శ్రీనివాసరావు, ఇంజమూరి చందు, బాలెన కృష్ణయ్య, నర్సింహారావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శిచల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రామస్వామి, గరిణె అరుణ, ఊట్కూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, చందా కిషన్, గజ్జల కోటేశ్వరరావు, గరిణె ప్రసాద్, దొంతగాని వెంకటేశ్వర్లు, శివరాంనాయక్, బచ్చలకూరి సుందర్‌రావు, లక్ష్మణ్‌రావు, ఆలయపూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆశయసాధనే సరైన నివాళి

హుజూర్‌నగర్ మే 5 ప్రభాతవార్త



అమరుల ఆశయాలు సాధించడమే వారికి అందించే సరైన నివాళి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం సిపిఐ నాయకులు కామ్రేడ్ రాంశెట్టి బ్రహ్మం 20వ వర్ధంతి సందర్భంగా నిర్మించిన ప్రయాణీకుల విశ్రాంతి ప్రాంగణం ప్రారంభించి, బ్రహ్మం చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి వర్ధంతిసభలో ఆయన మాట్లాడారు. బ్రహ్మం మన మధ్య లేనప్పటికీ ఆయన నిర్వహించిన ఉద్యమాలు, పార్టీలో పాల్గొన్న అంశాలు, మన మధ్య కనపడుతూనే ఉంటాయన్నారు. ఆర్థిక వ్యత్యాసాలు లేని మనుషుల మధ్య సమానత్వంఉండే సమసమాజ నిర్మాణంలో భాగస్వామిగా జీవితాంతం కృషి చేశారన్నారు. సిపిఐ పార్టీ నిబద్ధత గల కార్యకర్తగా పని చేస్తూ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిగా, సింగిల్‌విండో వైస్ చైర్మన్‌గా చేసిన కృషి ఎల్లకాలం గుర్తుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, సీనియర్ నాయకులు కెవిఎస్ఎన్.ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పాలకూరి బాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు కెవిఎన్.మూర్తి, జడ శ్రీనివాస్, ఎల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, ఆర్.శ్రీనివాస్, సోమగాని కృష్ణ, గుండా రమేష్, కొప్పోజు సూర్యనారాయణ, జడ వెంకన్న, జక్కుల శ్రీనివాస్, పొనుగుపాటి వాసుదేవరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి నాగారపు పాండు, కుటుంబ సభ్యులు రామిశెట్టి వీరవెంకటనారాయణ, రామిశెట్టి రాము పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు

నేరేడుచర్లరూరల్ మే 5 ప్రభాతవార్త



గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేసుందని నేరేడుచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు అన్నారు. ఆయన శుక్రవారం నేరేడుచర్ల మండలం మేదారం గ్రామంలో హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో 90మంది గీత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుబీమా తరహాలోనే గీత కార్మికులకు గీత బీమా పథకాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని, గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా గీత కార్మికులకు సంక్షేమపథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడసంఘం అధ్యక్షులు చనగాని శ్రీను, ఎంపిటిసి మండల రాజేష్,గ్రామ అధ్యక్షుడు కటికోల లక్ష్మీనారాయణ, గడ్డిపల్లి సహకార సంఘం డైరెక్టర్ కోన జానకి రాములు, నాయకులు సుంకరబోయిన మధు, అరిబండి సీతయ్య, కట్ట మధు, వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణ ఉత్సవం

మేళ్ళచెరువు మే 5 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలోవైశాఖ పూర్ణిమ సందర్భంగా శుక్రవారం కళ్యాణ ఉత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విశ్వక్సేనఆరాధన, పుణ్యాహావచనం, సమస్తదేవతల ఆహ్వానం, ఎదుర్కోళ్లఉత్సవం, పట్టువస్త్రాలసమర్పణ, జీలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, హారతులు, భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా సాగాయి. ఈ కార్యక్రమాలలో వేదాంతం వరప్రసాదాచార్యులు, తూమాటి లక్ష్మీనర్సింహాచార్యులు, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, అభివృద్ధి కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దేవాలయాలలో భక్తిగా ఆవులను పెంచాలి

మేళ్ళచెరువు మే 5 ప్రభాతవార్త

మండలంలోని రేయిన్ ఇండస్ట్రీయస్ ప్రియాసిమెంట్ కాలనీలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలోశుక్రవారం వైశాఖపౌర్ణమి సందర్భంగా నూతన గోశాలను ప్రారంభించారు. గోశాలలో 21 గోవులకు గోమాత పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ ప్రతి దేవాలయంలో శ్రద్ధగా, భక్తిగా ఆవులను పెంచాలని, గోవులకు ఆహారంను సమర్పించాలని, సకల దేవతల స్వరూపమైన ఆవు ల చుట్టూ భక్తులంతా ప్రదక్షణలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో జనరల్ మేనేజర్ గుర్రప్ప, జిల్లా పశువైద్య అధికారి శ్రీనివాసరావు, భవానిప్రసాద్, శ్రీనివాసరెడ్డి, వీరారెడ్డి, వెంకటేశ్వర్రావుతోపాటు ఆలయ అర్చకులు, వేదపండితులు, పరిశ్రమ అన్నివిభాగాల అధికారులు, అధిక సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



## ప్రజలు కంటి సమస్యల నుండి విముక్తి పొందాలి

**మునగాల, మే 5 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో శుక్రవారం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ జలగం సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో కంటి వెలుగు వైద్య శిబిరాలు ప్రజలను అంధత్వం నుండి విముక్తిని కలిగిస్తున్నాయన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యెల్లా శ్రీశైలం మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో 125 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, ఎక్కువ మంది దగ్గరి చూపు సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. 38 మంది దగ్గరి చూపు సమస్యతో బాధపడుతున్న వారికి రీడింగ్ కళ్లద్దాలు పంపిణీ చేశామని, 22 మందిని ఆపరేషన్‌ల కొరకు గుర్తించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు వైద్య శిబిరాలకు



వచ్చి కంటి పరీక్షలు చేయించుకుని అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు క్యాంపు మేనేజర్ లింగం రామకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి శిరీష, హెల్త్ అసిస్టెంట్ కొర్ర లింగయ్య, ఎఎన్ఎంలు లలిత, నర్సమ్మ, రమేష్, డీఈవో శైలజ, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, నిర్మల, ఆశా వర్కర్లు మేరమ్మ, అరుణ, అలివేలు, జీవిత, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మునుగోడు, మే 5 (ప్రభాతవార్త)**

తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైద్రాబాద్ వారి ఆదేశాల మేరకు చైర్మన్ న్యాయ సేవాధికార సంస్థ నల్లగొండ వారి సూచనల మేరకు మండల కేంద్ర ం లో రైతు వేదిక వద్ద వ్యవసాయ న్యాయ సలహా సహాయ కేంద్రం(అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్)ను ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగ రాజు, సీనియర్ సివిల్ జడ్జి డివిజర్ తేజోకార్తిక్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి, ఫస్ట్ క్లాస్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కె. శిరీష, జిల్లా సాంకేతిక సహాయ వ్యవసాయ అధికారి హుస్సేన్



బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి సమస్యలు ఉన్న రైతులకు ఈ క్లినిక్ సహాయం చేస్తుందని, అలాగే వారి హక్కులు, భాధ్యతలను తెలియజేసేందుకు వాటి పరిష్కారానికి అందుబాటులో పారా లీగల్ వాలంటీర్ న్యాయపరమైన సలహాలు, సూచనలు అందిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి ఎల్లయ్య, మండల వ్యవసాయా ధికారి శ్రీనివాస్, చండూరు మండల వ్యవసాయాధికారి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపిపి కర్నాటి స్వామి, మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లు, పారా లీగల్ వాలంటీర్లు, రైతులు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్ల ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**తిరుమలగిరి 05 (ప్రభాతవార్త)**



తిరుమలగిరి కార్యాలయ ఆవరణలో మున్సిపాల్టీ వర్కర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ కెవి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గౌఐడిచర్ల సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ మున్సిపాల్టీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అదనంగా 1000 రూపాయలు పెంచడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 15600 నుండి 16600 ఇస్తున్న కెసిఆర్, మున్సిపల్ మంత్రి కెటిఆర్‌కు, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ వెల్ఫేర్ యూనియన్ అధ్యక్షులు నిర్మల ఎల్లమ్మ, గౌరవాధ్యక్షులు లక్ష్మణ్, సోమయ్య, శ్రీను, వెంకట్, యాదగిరి, బాబు, రామనర్సయ్య, పద్మ, సుగుణమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**నిడమనూరు, మే 5 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని ఊట్కూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయం గురించి తెలుసుకున్నారు. చరవాణిలో మిల్లర్లతో మాట్లాడుతూ 24 గంటల్లో లారీలను పంపాలని హెచ్చరించారు. లారీ డ్రైవర్లకు రైతులు ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రమీల, పిఏసిఎస్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య, చారి, సైదమ్మ, పాతనబోయిన వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఎంపి ఉత్తమ్ క్యాంపు కార్యాలయం ముందు శాంతియుత నిరసన కార్యక్రమం

**నల్లగొండ టౌన్, మే 5 (ప్రభాతవార్త)**



కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో భజరంగ్‌దళ్ నిషేధం పెట్టినందుకు నిరసనగా శుక్రవారం నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ముందు బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా జపిస్తూ శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ హిందువులను, హిందూ దేవుళ్ల పట్ల కాంగ్రెస్ పార్టీ పూర్తి వ్యతిరేకంగా ఉండి హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందన్నారు. కర్ణాటక ఎన్నికల మేనిఫెస్టోలో భజరంగ్‌దళ్ నిషేధిస్తామనడాన్ని రాష్ట్ర వ్యాప్తంగా భజరంగ్‌దళ్,, హిందువులు, బిజెపి నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, దాసోజు యాదగిరిచారి, పోతేపాక సాంబయ్య, లింగస్వామి, దాయం భూపాల్‌రెడ్డి, పాలకూరి రవిగౌడ్, రావెళ్ల కాశమ్మ, దర్శనం వేణు, గుండా నవీన్‌రెడ్డి, శ్యామ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మెను పరిష్కరించాలి

**మునగాల, మే 5 (ప్రభాతవార్త)**

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన నిరసన దీక్ష 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ తరపున సంఘీభావం, మద్దతు ప్రకటించి ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఉద్యోగ కాలపరిమితి పూర్తి అయిన తరువాత కూడా వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయకపోవడం భాదాకరమన్నారు. వారి ప్రధాన డిమాండ్లను



వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షులు రజిత, సుధాకర్, ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, కోశాధికారి బ్రహ్మారెడ్డి, కార్యవర్గ సభ్యులు అజయ్, నాగరాజు, అనిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతి చేసుకోవాలని రైతుల ధర్నా

**కనగల్, మే 5 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లుల్లో దిగుమతి చేసుకోవడం లేదని ఆరోపిస్తూ రైతులు శుక్రవారం ధర్నాకు దిగారు. విషయాన్ని తెలుసుకున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, సివిల్ సప్లయ్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సంబంధిత మిల్లు నుండి లారీలను దిగుమతి చేసుకోవాలని సూచించడంతో రైతులు ధర్నాను విరమించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యంలో తాలు లేకుండా చూసుకుని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించుటకు ట్యాబ్ ఎంట్రీ వెంటనే చేయాలని సూచించారు. కేంద్రంలో ధాన్యం ఎక్కువగా ఉన్నందున ఎక్కువ లారీలను ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రతి రోజు రెవిన్యూ సిబ్బంది, సివిల్ సప్లయ్ సిబ్బంది కేంద్రాలను పరిశీలించి ఎప్పటికప్పుడు కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాసు, ఎస్ఐ నగేష్ ఉన్నారు.

## ఓటర్ జాబితాలను పరిశీలించిన ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్

**నిడమనూరు, మే 5 (ప్రభాతవార్త)**

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లీల నియోజకవర్గంలోని అన్ని మండలాల తొలగింపు ఓటర్ జాబితాలో తొలగించిన, విచారణ నివేదికలను పరిశీలించారు. ధరఖాస్తులను వెంటనే విచారణ పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఫారం 6, 7, 8 అబ్‌స్ట్రాక్టు అనగా ఫారం 9, 10, 11, 11ఎ, 11బి జాబితాలను అందజేశారు. ప్రతి వారం ఇట్టి జాబితాలను అందజేస్తామని తెలియజేశారు. ఇట్టి జాబితాలను పరిశీలించుకోవాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు మంగ, సైదులు, పాండు, సైదులు, శివకుమార్, ప్రమీల, డిటి హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ రాజిరెడ్డి, రాజకీయ నాయకులు సత్యం, వీరారెడ్డి, కోటేష్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్

చిట్యాల, మే 5 ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని సంతోష్‌నగర్‌లో 5వ వార్డులోని గుండె నర్సింహ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వార్డు కౌన్సిలర్ జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్ నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, డైరెక్టర్ నక్కనబోయిన రాజయ్య యాదవ్, మాజీ వార్డు సభ్యులు జంపాల వెంకన్న, చెర్కుపల్లి శ్రీశైలం, జడల మల్లేష్ యాదవ్, పావిరాల మల్లేష్ యాదవ్, ఆవుల సతీష్ యాదవ్, మిర్యాల గణేష్, నారబోయిన నరేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే అభినందన

చిట్యాల, మే 5 ప్రభాతవార్త



చిట్యాల పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభినందించారు. అధ్యక్షులుగా ఎన్నుకోబడిన జగిని భిక్షంరెడ్డి, నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మెండే సైదులు, బెల్లి సత్తయ్య, జిట్ట బొందయ్య, జిట్టా చంద్రకాంత్, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా బాల నరసింహుని కళ్యాణం

చిట్యాల, మే 5 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల శివారులో గల శ్రీ బాల నరసింహ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన స్వామి వారి తిరు కళ్యాణానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆచార్యత్వంలో జరిగిన కళ్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి దంపతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, దేవాలయ చైర్మన్ బొర్రారెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట పద్మ బొందయ్య, గ్రంథాలయ చైర్మన్ దాసరి నరసింహ, అన్నప్రసాద దాతలు వాసా విద్యాసాగర్, జెయ్యారపు శివప్రసాద్, పొన్నం లక్ష్మయ్య, చిత్రగంటి ప్రవీణ్, జిట్టా చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్యదర్శిగా చందర్‌రావు భాధ్యతల స్వీకరణ

నిడమనూరు, మే 5 ప్రభాతవార్త

నిడమనూరు మార్కెట్ కమిటీ ప్రధమశ్రేణి కార్యదర్శిగా చందర్‌రావు శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, సహాయ కార్యదర్శి వేణుకుమార్, సూపర్‌వైజర్ మౌనిక, సిబ్బంది ఆయనను ఘనంగా శాలువాలు, పూలబొకేలతో సత్కరించారు.

## నాగార్జునకు పంచాయితీ కార్యదర్శుల నివాళి

చిట్యాల రూరల్, మే 5 ప్రభాతవార్త



చిట్యాల మండలం పేరేపల్లి గ్రామ సర్పంచ్ అంతటి వెంకటేష్‌గౌడ్ సోదరుడు అంతటి నాగార్జునగౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు నాగార్జున నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన సోదరుడు వెంకటేష్‌గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు ఎం. కృష్ణయ్య, గోలి మల్లేష్, ఉప్పునూతల నర్సింహ, శ్రీధర్‌రెడ్డి, లింగస్వామి, సుధాకర్, శారద, మౌనిక, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## సూచికల బోర్డు ఏర్పాటు తప్పనిసరి

నల్లగొండ టౌన్, మే 5 ప్రభాతవార్త



పట్టణంలో పనులు జరుగుతున్న చోట తప్పనిసరిగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో కాంట్రాక్టర్లు, టౌన్ ప్లానింగ్ బిల్డర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పనులు జరిగే చోట కావాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రాణనష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపార్టుమెంట్‌లు నిర్మించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ బిల్డర్లకు సూచించారు. మైనర్ల చేత పనులు చేయించడం చట్ట విరుద్ధమని, నూతనంగా నిర్మించే ప్రతి ఇంటి వద్ద యజమానులు ఇంకుడు గుంతలను విధిగా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్‌శాఖ ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నల్లగొండ టౌన్, మే 5 ప్రభాతవార్త



పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ సేవా కార్యక్రమాలు క్లబ్ జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో 300 మంది రోగులకు అల్పాహారం, జిల్లా క్షయ రోగులకు పౌష్టికాహార కిట్‌లు పంపిణీ చేశారు. పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఈసీజీ మిషన్‌ను అందజేశారు. అదే విధంగా బోయవాడ ప్రభుత్వ పాఠశాలలో వేసవి కాలం శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న విద్యార్థులకు రాగి జావను డీఈవో భిక్షపతి చేతుల మీదుగా అందజేశారు. వర్తకులకు గొడుగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిఎల్‌టి కోఆర్డినేటర్ కెవి ప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు చిలుకూరి రామకృష్ణ, కార్యదర్శి అక్కినేపల్లి విద్యాసాగర్,కోశాధికారి ఎరమాద అశోక్, రీజనల్ చైర్‌పర్సన్ సతీష్‌కుమార్, జోన్ చైర్‌పర్సన్ అశోక్‌రెడ్డి, గుండెబోయిన లింగయ్య, డాక్టర్లు పుల్లారావు, మిర్యాల యాదగిరి, కోటేశ్వర్‌రావు, యల్‌వి కుమార్, మందడి నర్సిరెడ్డి, సత్యనారాయణ, ఎరమాద శ్రీనివాస్, మందడి శంకర్‌రెడ్డి, నిమ్మల పిచ్చయ్య, సైదులు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమ్మెకు పంచాయితీ కార్మికుల మద్దతు

చిట్యాల, మే 5 ప్రభాతవార్త



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మె శుక్రవారం 8వ రోజుకు చేరింది. సమ్మెకు సంఘీభావంగా గ్రామపంచాయితీ పారిశుద్య సిబ్బంది పాల్గొని మద్దతు తెలిపారు. కార్యదర్శుల సమ్మె కారణంగా గ్రామాల్లో దిశా నిర్దేశం చేసే వారు లేక తమ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. వెంటనే న్యాయబద్ధమైన డిమాండ్ అయిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని కార్మికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## రెజ్లర్లను గాయపరిచిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, మే 5 ప్రభాతవార్త

అర్ధరాత్రి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా పోరాడుతున్న రెజ్లర్లను పాశవికంగా గాయపరచి మహిళా యోధులను దుర్భాషలాడిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ నిరసన తెలుపుతున్నారన్నారు. సదరు సాధారణ మహిళ కేసు పెడితే చర్యలు తీసుకునే చట్టాలున్న ఈ దేశంలో ఒకరు కాదు ఇద్దరు కాదు మూకుమ్మడిగా రెజ్లర్లందరూ దేశ రాజధాని నడిబొడ్డున పోరాడుతుంటే తమ పార్టీ ఎంపి అని వెనకేసుకొచ్చి అధికార దుర్వినియోగానికి పాల్పడడాన్ని సభ్య సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారించి శిక్షించాలన్నారు.

## అంధత్వ నిర్మూలనకే కంటి వెలుగు

చిట్యాల రూరల్, మే 5 ప్రభాతవార్త



అంధత్వ నిర్మూలనకే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని సర్పంచ్ కక్కిరేణి బొందయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని సుంకెనపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వెలిమినేడు పిహెచ్‌సి వైద్యాధికారి ఉబ్బు నరసింహ, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం శిబిరంలో ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. అదే విధంగా శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు, పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో కంటి సంబంధిత సమస్యలను దూరం చేసేందుకే కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేశారని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ శిబిరాలలో నేత్ర పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి లక్ష్మి, ఎఎన్‌ఎం పార్వతి, పీఎంవో ప్రశాంతి, ఆపరేటర్ స్వామి, వార్డు సభ్యులు బాతరాజు రమేష్, కొత్త యాదమ్మ, ఆవుల సునీత, అంబాల నర్సింహ, గుడ్డేటి రజిత, కోఆప్షన్ సభ్యులు లగ్గోని సోమలింగం, నాయకులు బల్గూరి సైదులు, యాకారి నరేందర్, ఆశా కార్యకర్తలు సుజాత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## వంటావర్పు, సహపంక్తి భోజనాలు

నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ, ఇచ్చిన మాట ప్రకారం తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలంటూ దీక్షలకు దిగిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ 7వ రోజు నిరసనలో భాగంగా రోడ్డుపై వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రిగాను ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. అనంతరం సహపంక్తి భోజనాలను చేశారు. తమ భార్యాపిల్లలతో రోడ్డున పడ్డామని తమని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల జూనియర్ పాంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ పర్యటనను విజయవంతం చేయాలి

తుంగతుర్తి 05 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్‌లో విద్యార్థి నిరుద్యోగ గర్జనకు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వస్తున్నారని కార్యకర్తలు నిరుద్యోగులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, ఎల్‌డిఎంఆర్‌సి నియోజకవర్గ ఇన్‌చార్జి బాలలక్ష్మి, నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 9 ఏళ్ల తెలంగాణ ప్రభుత్వంలో నిరుద్యోగ బతుకులు ఆగమ్య గోచరంగా మారాయన్నారు. తూతూ మంత్రంగా నోటిఫికేషన్లు విడుదల చేసి ఆన్‌లైన్ అప్లికేషన్ల ద్వారా ఫీజులను దండుకుంటున్నారని ఆరోపించారు. ఖాళీలను భర్తీ



చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావడానికి నిరుద్యోగుల పక్షాన యువత తరఫున కాంగ్రెస్ పోరాడుతుందని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పోలీసు యంత్రాంగం మొత్తం అధికార పార్టీ ఎమ్మెల్యే కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కనుసన్నలోనే తిరుమలగిరి మండలంలోని దళిత బంధు పథకంలో అక్రమాలు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్‌రావు, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కల అవిలమల్లు, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, అర్వపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మొరపాక సత్యం, అర్వపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగి శ్రీను, నూతనకల్ మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హాఫీజ్‌ఖాన్, అన్నారం సర్పంచ్ మిట్టగడుపుల అనుఖ్, మద్దిరాల మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రామడుగు నవీన్‌చారి, యువజన కాంగ్రెస్ నాయకులు అశోక్‌యాదవ్, రావులపల్లి మాజీ ఎంపిటిసి బాబు, సుధాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన కార్యాచరణ ప్రణాళిక

నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్ కాంప్లెక్స్ ఆవరణలో నిర్మించాలని తలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి యుద్ధప్రాతిపదికన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నకిరేకల్ శాసన సభ్యులు ఆర్‌టిసి అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన క్యాంపుకార్యాలయంలో సంస్థ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో మాట్లాడుతూ వెంటనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి , డిపో మేనేజర్ , ఇంజనీర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వినూత్న ప్రదర్శనతో జూనియర్
## పంచాయతీ కార్యదర్శుల నిరసన

నూతనకల్ 05 ప్రభాతవార్త

రంగోలి వేసి వినూత్న ప్రదర్శనతో శుక్రవారం తమ నిరసనను జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వ్యక్తం చేశారు. తమను రెగ్యులర్ చేయాలని గత ఎనిమిది రోజుల నుండి నిర్వహిస్తున్న శాంతియుత నిరవధిక సమ్మెలో భాగంగా రంగోలితో ముగ్గులను వేసి తాము నిర్వహిస్తున్న విధి నిర్వహణను ప్రదర్శించి తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేశారు. ఇంతటి పనిభారాన్ని మాపై మోపి కనీస వేతనాలు మాకు అందించడం లేదని మా కుటుంబాలను పోషించుకోవడం కష్ట సాధ్యమవుతుందని ప్రభుత్వం మాపై దృష్టి సారించి మాకు ఖచ్చితమైన న్యాయం చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు పూర్తయిన నాలుగు సంవత్సరాల ప్రొబెషనరీ కాలాన్ని సర్విస్ కాలంగా గుర్తించాలని ఓపిఎస్‌లను జెపిఎస్‌లుగా కన్వర్టు



చేయాలని విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు ఆర్థికసాయం చేసి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గంగరాజు, ఉమేష్, వెంకట్‌రెడ్డి, వెంకన్న, అనిల్, వెంకన్న, మధుసుదన్‌రెడ్డి, శ్రీనాథ్, వినోద, శృతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షతను ఎదిరించాలి

నూతనకల్ 05 ప్రభాతవార్త



బాలికలు తమ పట్ల ఎదురవుతున్న వివక్షతలను ఎదిరించాలని ఎంవి ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లి రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సోమ్లా తండా ఆవాస ప్రాంతమైన తేజ తండాలో ఐసిడిఎస్, ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిషోర బాలికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో బాలికలకు ఇంటి వంట పనులు చేయించడం, బాలురను ఇంటి పనుల్లో సహాయం చేయనివ్వకుండా వివక్షతను చూపడం సరికాదని అన్నారు. మహిళలకు వేతనం లేని పనులను అధిక వేతనం ఉన్న పనుల్లో పురుషులు ఉన్నారని తెలిపారు. బాలికలు ధైర్యంగా వివక్షతను ఎదిరించి సమానత్వాన్ని సాధించాలని కోరారు. అంగనివాడి టీచర్ గుగులోత్ కమల మాట్లాడుతూ బాలికలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోని లక్ష్య సాధనకు చదువులలో రాణించి ఎదగాలని బాల్య వివాహాలను, హింసలను ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగనివాడి టీచర్ సుజాత, కిషోర బాలికల ప్రతినిధులు రజిత, సుష్మా, రాజేశ్వరి, స్వప్న, నిహారిక, వినోద, సరిత, కీర్తన, పావని, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగపరుచుకోవాలి

నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త

ప్రతి ఇంటిలో కూడా ఆరోగ్యవంగా ఎటువంటి సమస్యలను ఎదుర్కోకుండా ఉండేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక ఆరోగ్య సంరక్షణ పథకాలను అమలు చేస్తున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పల్లెదవాఖానాలతో అన్ని ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్సను అందించడంతో పాటు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఎటువంటి కంటి సమస్యలున్నా వారిటి ఉర్తించి సరైన చికిత్సను అందిస్తున్నారు కాబటి ప్రజా ప్రతినిధులు మరియు ఆరోగ్య సిబ్బంది ఈ విషయంపట్ల గ్రామస్థులకు పూర్తి అవగాహన కల్పించి వారు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకునేలా చూడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,



స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నూకల శంకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, మండల వైద్య అధికారి డా॥ సారా సుల్తానా, సిబ్బంది, వైద్య అధికారులు మరియు ప్రజాప్రతినిధులు, మాజి సర్పంచ్ బొక్క భూపాల్ రెడ్డి, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

నూతనకల్ 05 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికను శుక్రవారం అసోసియేషన్ సభ్యులందరి సమక్షంలో నిర్వహించి అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాస ఉప్పల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఉప్పుల సతీష్, ప్రధాన కార్యదర్శిగా గోల్కొండ ఉప్పలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్య దర్శులు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి అసోసియేషన్ సభ్యులతో ఎవరికి ఏలాంటి సమస్యలు వచ్చిన తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి అహర్నిషలు శ్రమిస్తామని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో కృష్ణారెడ్డి, మహేష్‌రెడ్డి, గణేష్, రవి, మహేందర్, ముత్యం రెడ్డి, గంగారెడ్డి, ఉప్పలయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక శారీరిక వికాసానికి దోహదపడతాయి

నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త

క్రీడల తో పిన్నవయస్కులనుండి పెద్దవారవరకు ఒ క కొత్త ఉత్సాహం పెంపొందడంతోపాటు మానసిక మరియు శారీరిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. నల్లగొండ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో యువత రాణించాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి వారికి ఉత్సాహాన్ని కలిగించాలని క్రీడాకారులకు అన్ని వసతులను అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ నెల 30 వరకు కొనసాగే వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొనే క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని కూడా అందిస్తామని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ప్రకటన పట్ల జిల్లా హ్యాండ్ బాల అసోసియేషన్ సభ్యులు ఆయనకు ప్రత్యక కతొజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అసోసియేషన్ ప్ర.కార్యదర్శి చింతకామల పుల్లయ్య, శిబిరం నిర్వాహకులు జాల సాయిరాజ్, ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్ , గ్రామస్థులు, క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మరమగ్గాలకు ఉచిత కరెంటు ఇస్తాం ..

**-పేదల భూములు గుంజుకుంటే ఖబర్దార్**

**-గీత కార్మికుల ప్రమాద భీమా ప్రీమియం చెల్లిస్తాం**

**-బునాదిగాని కాల్వ పూర్తి చేయకపోవడం ప్రభుత్వ అసమర్ధత**

**-ఇందిరమ్మ రాజ్యంతోనే రాష్ట్రభవితవ్యం**





*భువనగిరి, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చినట్టుగానే నేత మరమగ్గాలకు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత కరెంటు ఇస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రకటించారు. శుక్రవారం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బీబీనగర్ మండలం గొల్లగూడెం, మగ్ధుంపల్లి, చిన్న పలుగుతండా, పెద్ద పలుగు తండా, గుర్రాల దండి, పెద్ద రావులపల్లి గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్బంగా ఆయా గ్రామాలో పాదయాత్రకు ప్రజలు అడుగడుగునా స్వాగతం పలుకుతూ మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు. ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అవసరమైనందున గుడ్డలను తయారు చేయడానికి నేతన్నలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలోనే నూలు వడికే చెరువు ఉందని, కాంగ్రెస్ పార్టీకి నేత అన్నలకు విడదీయని అనుబంధానికి ఇదే సంకేతం అన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన భూములను బలవంతంగా గుంజుకుంటే ఖబర్దార్ అని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికారంలోకి రావడానికి దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని హామీని విస్మరించి గత ప్రభుత్వాలు, దళిత, గిరిజన బడుగు, బలహీన వర్గాలకు పంపిణీ చేసిన అసైన్డ్



భూములను బలవంతంగా గుంజుకుంటున్న కేసిఆర్ ప్రభుత్వాలకు పేదల ఉసురు తప్పనిసరిగా తలుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న మిగులు భూములు అన్నింటిని పేదల పంచుతామని, అసైన్డ్ కమిటీలను తిరిగి పునరుద్దరణ చేస్తామని ప్రకటించారు. గీత కార్మికులు తాటి చెట్లు ప్రతి రోజు ఎక్కి, దిగడం వారికి పునర్జన్మనేని, ఇంతటి ప్రమాదకరమైన వృత్తిని కొనసాగిస్తున్న గీత కార్మికుల శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గీత కార్మికులకు ప్రమాద భీమా ప్రీమియం డబ్బులను ప్రభుత్వం పూర్తిగా చెల్లించి తాటి చెట్టు పై నుండి పడిన కార్మికులకు ప్రమాద భీమా వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గొల్ల, కురుములకు పంపిణీ చేస్తున్న గొర్ల పథకం అవినీతిమయంగా మారిందని, లబ్దిదారులు తనతో చెబుతున్నట్లు వెల్లడించారు. వేలమంది లబ్ధిదారులు డీడీలు కట్టి ఏడాది దాటినప్పటికి ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయడం లేదని వివరించారు. కొలువులు రాకుండా నిరుద్యోగులను మోసం చేస్తూ కేసిఆర్ ప్రభుత్వం దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నదని నిప్పులు చెరిగారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో బునాదిగాని కాలువ పనులు మొదలు పెట్టినప్పటికి, ఇప్పటి వరకు ప్రభుత్వం పూర్తి చేయకపోవడం అసమర్ధతకు నిదర్శనమని విమర్శించారు. బునాదిగాని కాల్వ విస్తకరణ పనులు యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ ఆగమైపోయిందని అన్నారు. నాలుగు కోట్ల మందికి చెందాల్సిన సంపద కేసిఆర్ కుటుంబంలో నలుగురికి మాత్రమే దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. 2023 -24 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదికారంలోకి తీసుకువచ్చి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడానికి విద్యార్థిలోకం నడుం బిగించిందని వివరించారు. తెలంగాణ ప్రజల సంపద నాలుగు కోట్లు మందికి చెందకుండా దోపిడి చేస్తున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనపడం త్వరలోనే ఉందని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యంతోనే రాష్ట్ర భవితవ్యం ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు జాబ్‌క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగులు వచ్చేంత వరకు నిరుద్యోగ బృతి ఇస్తామని హామీ ఇచ్చారు. పశ్నాపత్రాలు లీకు కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుని టీఎప్పీఎస్సీ ద్వారా పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని వెల్లడించారు. కేజీ నుండి పీజీ వరకు ఇంగ్లీష్ మీడియంలో ఉచితంగా నిర్భంధ విద్యను అందిస్తామని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ.5లక్షల వరకు మెరుగైన వైద్యం అందించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామన్నారు. పాదయాత్రలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీ.ప్రమోద్‌కుమార్, డెలిగేట్ నెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల జైహిందగౌడ్, మాజీ జడ్పీటీసీ చెరువు అచ్చయ్యగౌడ్, నర్సింహాగౌడ్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ళను విమర్శించే స్థాయి కుంభంకు లేదు

**-అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు**

**-మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ అధ్యక్షులు**



*భువనగిరి, ప్రభాతవార్త :*

అభివృద్ధి ప్రధాత, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభ అనిల్‌కుమార్‌కు లేదని మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌లు అన్నారు. అనిల్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు ఓర్వలేని అభివృద్ధి నిరోధకులను తీవ్రంగా విమర్శించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యలతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పట్టణంలో కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులు కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వర్షం వస్తే మినీ చెరువుగా మారిన జూనియర్ కళాశాల గ్రౌండ్‌ను మల్టీపర్పస్ గ్రౌండ్‌ను మల్టీపర్పస్ క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గ్లాస్ ప్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి కళాశాల మైదానం అభివృద్ధికి రూ.90 లక్షల విరాళాలను ఇప్పించారని, ఇప్పటికే రూ.40లక్షల ఖర్చుతో గ్రౌండ్ మొత్తాన్ని లెవెలింగ్ చేయించినట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు. మిగతా రూ.50లక్షలతో స్టేడియం అభివృద్ధిని చేయడానికి పలు కార్య క్రమాలు జరుగు తున్నాయని వివరించారు. పట్టణంలో దినదినాభివృద్ధి చెందుతూ వాహనాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో రోడ్లు ముఖ్యం గా ప్రధాన రోడ్డు వెడల్పు చేయాలని రూ.22కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. చమ్మ చౌరస్తా శంకరయ్య హోటల్ జలీల్‌పూర్ తదితర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన నడుస్తున్నాయని ఆ పనులన్ని యార్డులలో బీటీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. గత 30 ఏళ్ళుగా రోడ్డు సౌకర్యం లేక రైల్వే గేటుతో తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్న 2వేల మంది అర్బన్ కాలనీ వాసుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తున్నారని అందుకు కిసాన్ నగర రైల్వే ట్రాక్ అవతల నుండి అర్బన్ కాలనీకి రోడ్డు వేయడానికి కావాల్సిన రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేయాల్సిన నేపథ్యంలో ఈ సమస్యను మున్సిపల్ శాఖ మంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకుపోయి మెప్పించి వారి ద్వారా రూ.2కోట్ల మంజూరు చేయించి అట్టి భూమిని కొనుగోలు చేసినట్లు టీఆర్ఎస్ నాయకులు వివరించారు. ఈ నిధులలో ఒక కోటి ముప్పై లక్షల పట్టాదారులకు ఇచ్చి మిగులు నిధులతో రోడ్డు నిర్మాణం చేసి అర్భనీ కాలనీలో పాటు మరో రెండు వార్డుల ప్రజల కష్టాలను తీర్చడానికి ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి పనులను తీర్చడానికి ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకురాలు అభివృద్ధి పనులకు సహకారం అందించకుండా అడ్డు తగు లోద్దని హితవు పలికారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ నిధులు విడుదల చేశారని, అట్టి నిధులతో నియోజకవర్గం ముఖ్యంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అభివృద్ధి పనుల కోసం పట్టణంలో ఖర్చు పెడుతున్న నిధులపై ప్రతిపైసా తమ వద్ద లెక్క ఉందని చూపడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు మున్సిపల్ హెల్మెట్లుగాఉ ఉన్న సమయంలో పట్టణాన్ని గాలికి వదిలి ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రత్యేక దృష్టి పెట్టి రాత్రింబగళ్ళు పనిచేస్తున్నారని అన్నారు. అభివృద్ధి పనులు జరిగి ప్రజలకు ఏ సమస్యలు లేకుండా తమకు రాజకీయ పబ్బం గడపవద్దని భావించి అభివృద్ధి నిరోధకులుగా విమర్శిస్తున్నారని మండిపడ్డారు. త్రిబుల్ ఆర్ రోడ్డు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యేకు సంబంధించినది కాదు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం అని ఇష్టానుసారం ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. స్థానిక ఎంపీ మీ పార్టీకి చెందిన వారే కదా త్రిబుల్ రోడ్డుపై కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. ఈ రోడ్డుపై కేంద్రంపై పోరాటం చేయడానికి మా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు వాస్తవాలను తెలుసుకుని స్థాయికి తగ్గట్టుగా విమర్శలు చేయాలని, స్థాయి తగ్గి నిత్యం, ప్రజల మధ్య అభివృద్ధిని ఆకాంక్షించే ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు, విమర్శలు చేస్తే ప్రజలు గుణపాం చెప్తారని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాచమళ్ళ రమేష్, గోమారి సుధాకర్‌రెడ్డి, నువ్వుల సతన్యనారాయణ, గాదె శ్రీనివాస్, ఎగ్బాల్‌చౌదరి, రిటైర్డ్ ఎమ్మార్వో మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బుద్ధ వనములో 2567వ బుద్ధ జయంతి వేడుకలు

*నాగార్జునసాగర్, మే 05, ప్రభాతవార్త:*
ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బుద్ధ వనంలో శుక్రవారం నాడు బుద్ధ జయంతిని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులోని అంబేద్కర్ విగ్రహం నుండి నాగార్జున సాగర్ బుద్ధవనం వరకు 200 కార్లతో శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ముఖ్య అతిథిగా పాల్గొని వారికి స్వాగతం పలికారు. అనంతరం బౌద్ద గురువుల బౌద్ద భిక్షువులతో బౌద్ధ సంప్రదాయబద్దంగా వాయిద్యాలు చేసుకుంటూ బుద్దవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యకు అతిధులకు స్వాగతం పలికారు. బుద్ద చరిత్ర వనంలోని బుద్దుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి ప్రార్థనలు చేశారు. బుద్దవనం సమావేశ మందిరంలో మాజీ యుజిసి చైర్మన్ సుఖదేవ్‌తో రాట్ మెన్సికాంగ్, బౌద్ద బిక్షువు సంఘ పాలజీ బౌద్ద బిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంఘపాలజి బుద్దుని జీవిత చరిత్ర ఘట్టాలను వివరించారు. ఆయన శాంతి మార్గం అందరికి ఆచరణ యోగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ




బ్రహ్మానందరెడ్డి, నందికొండ మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రఘువీర్‌బిన్నీ, బుద్దవనం ఓఎస్‌డి సుధన్‌రెడ్డి, ఎస్సీ క్రాంతిబాబు, బౌద్ద నిపుణుడు ఎక్స్‌పర్ట్ కన్సల్టెంట్ ఈమని శివనాగిరెడ్డి, బుద్దవనం డిజైన్ ఇంచార్జి శ్యామ్‌సుందర్, కె. వెంకటేశ్వర్లు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర్వులు వచ్చేసిన్యా-వచ్చే నెల నుంచే జీతాలు

**-పారిశుద్య కార్మికులకు రూ.1000**

**-పెంపు జిల్లా వ్యాప్తంగా 1875 మందికిలబ్ధి, కార్మికుల్లో సంతోషం**

*గుండాల ప్రభాతవార్త:*
పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.1000 వేతనం పెంచుతూ సీఎం కేసీఆర్ ప్రకటించటంతో జిల్లాలో 1875 కార్మికులకు మందికి లబ్ధిచేకూరనుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలుండగా, పారిశుధ్యకార్మికులు 1875 మంది పని చేస్తున్నారు. వీరికి 2019 అక్టోబర్ 14న జీవో 51 ప్రకారం నెలకు రూ.8,500 చెల్లింపు జరుపుతోంది. ప్రభుత్వ ప్రకటనతో ప్రస్తుతం వచ్చే రూ.8.500లకు బదులు అదనంగా మరో వెయ్యి అందనుండడంతో వచ్చే నెల(జూన్) నుంచి రూ.9,500 రానుంది. 2019లో జనాభా ప్రాతిపదికన పారిశుద్య కార్మికులను గ్రామాల్లో నియమించారు. 500 జనాభాకు ఒక కార్మికుడి చొప్పున తీసుకున్నారు. ఇందులో భాగంగా ఐదు వందల జనాభా దాటితే ఇద్దరిని నియమించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ప్రతి పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, నీటి ట్యాంకర్ అందుబాటులోకి వచ్చాయి. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు చెత్తసేకరణతోపాటు నీటి సరఫరా, గ్రామంలో విద్యుత్ దీపాలు ఆపరేటింగ్, పన్నుల వసూలు, పల్లెప్రకృతి వనాల్లో చెట్లకునీరు పెట్టడం, పల్లె ప్రగతిలో భాగంగా పలు కార్యక్రమాలు చేయాల్సి ఉంటుంది. ప్రతిరోజు తడి, పొడి చెత్త సేకరణతో భాగంగా పలు కార్యక్రమాలు చేయాల్సి ఉంటుంది. ప్రతిరోజు తడి, పోడి చెత్త సేకరణతో



పల్లెలన్నీ పరిశుభ్రంగా తయారవుతున్నాయి. దీంతో పారిశుధ్య సమస్యల తొలగిపోయి, పల్లెలన్నీ పచ్చదనం పరుచుకుంటు సంతోషంగా ఉంది, సీఎం కేసీఆర్ మాకు జీతం పెంచటంతో సంతోషంగా ఉందని వార్షిక కార్మికులు పేర్కొంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో అనేక రకాల పారిశుద్య పనులు నిర్వహిస్తున్నారు. ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో పనిచేస్తున్న 1875 మంది గ్రామపంచాయతీ కార్మికులకు మరో రూ.వెయ్యి పెంచుతూ ప్రభ్తువం అందుకు సంబంధించిన జీవో ఉత్తర్వులు జారీ చేయడంతో కార్మిక కుటుంబాల్లో హర్షాధికేతన్ల వ్యక్తం అవుతున్నాయి. గతంలో గ్రామపంచాయతీ కార్మికులకు రూ.1500 నుంచి రూ.3000 లోపు మాత్రమే గౌరవవేతనం అందించేవారని, అవి కూడా ఆరు నెలలకు ఒకసారి చెల్లింపులు జరిగేవి, ప్రతినెల రూ.8500 చొప్పున గత మూడు సంవత్సరాల నుండి కార్మికులకు అందుతున్నాయి.

# ప్రపంచ గతిని మార్చిన ఘనుడు కారల్ మార్క్స్

## -సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా కారల్‌మార్క్స్ 205వ జయంతి వేడుకలు

*మోత్కూరు, ప్రభాతవార్త :*
మోత్కూరు మున్సిపల్ పట్టణంలోని కేఆర్ భవనంలో సీపీఐ ఆధ్వర్యంలో కారల్‌మార్క్స్ 205వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాసికంటి లక్ష్మీనరసయ్యలు పాల్గొని చిత్రపటానికి పటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రపంచంలో జరుగుతున్నటువంటి అనేక సిద్ధాంతాలను పరిశీలించిన గతి తాటిక భౌతిక శాస్త్రం రూపొందించి ప్రపంచ దేశాల్లో జరుగుతున్నటువంటి అన్యాయాలను, మానవుల పుట్టిక దానికి సంబంధించిన శాస్త్రంలో పాటు ఈ వ్యవస్థలోన మార్పులు తీసుకురావడానికి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తం చేసి శాస్త్రీయ సోషలిజం మాత్రమే ఈ ప్రపంచానికి పరిష్కార మార్గమని చాటి చెప్పిన మహనీయుడని, అనేక దేశాలు విముక్తి కలిగినవి, అందులో భాగంగా సోవియట్ రష్యాలో లెనిన్ నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఈ ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఏర్పడడానికి సిద్ధాంతమే కారణమని తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాదానికి ధీటుగా




కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాలు ఎదిగి సామ్రాజ్యవాద వాదులకు అరాచకాలను అరికట్టడం జరిగిందని అన్నారు. ఇప్పటికే మార్క్సిజం మాత్రమే ప్రపంచ గతిని మార్చగలదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మోత్కూరు మండల కార్యదర్శి అన్నపు వెంకట్, గీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, మోత్కూరు పట్టణ కార్యదర్శి పులంకరం మల్లేష్, బీసీ సాధన సమితి మండల అధ్యక్షుడు పెండెం వెంకటేశ్వరరావు, నాగయ్య, చిప్పలపల్లి ప్రశాంత్, కడమంచి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాత పాటేశ్వరమ్మ తిరునాళ్లు

*దామరచర్ల మే 5 ప్రభాతవార్త*



మండలంలోని తాళ్లవీరప్పగూడెం గ్రామంలో శుక్రవారం పాతపాటేశ్వరమ్మ తిరునాళ్లు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే జాతర మహోత్సవానికి వేలాదిగా తరలివచా ్చరు. స్థానిక ఎమ్మెల్యే నలమోతుభాస్కర్‌రావు, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డిహాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ వీధుల్లో అమ ్మవారి సిరిమాను ఊరేగింపు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచ్ బాల సుజాత శ్రీనివాస్‌నాయుడు, ఎంపిటిసి రాయికింది సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీ సంఘం నియోజవర్గ అధ్యక్షునిగా గుర్రం మార్కండేయులు



*నేరేడుచర్లటౌన్ మే 5 ప్రభాతవార్త*
హుజూర్‌నగర్ నియోజకవర్గ పద్మశాలీ సంఘ అధ్యక్షునిగా నేరేడుచర్లకు చెందిన గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయులు నియామకమయ్యారు. శుక్రవారం మట ్టపల్లి పద్మశాలీ నిత్యఅన్నదానసత్రంలో సూర్యపేట జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ ంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడి ్డ నూతనంగా ఎన్నికైన మార్కండేయులను పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కండేయులు మాట్లాడుతూ నిరంతరం అందుబాటులో ఉంటూ పద్మశాలీ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా ప్రయత్నిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈఎన్నిక సమావేశంలో జిల్లా పద్మశాలీ సంఘం కోశాధికారి దొంగరి నరి ్సంహారావు, యువజన సంఘ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి యుగంధర్, మాజీ జడ్‌పిటిసి ముశం నర్సింహ, నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు చిన్నం వీరమల్లు, మట్టపల్లి దేవాలయ కమిటి సభ్యుడు గోలి శ్రీనివాస్, మట్టపల్లి నిత్యాన్నదాన సత్రకమిటి అధ్యక్షుడు యామిని కుమారస్వామి, గౌరవ అధ్యక్షుడు జెల్లా సత్తయ్య, నేరేడుచర్ల, మేళ్లచెరువు పద్మశాలీ సంఘ అధ్యక్షులు పిల్లలమర్రి పుల్లారావు, జల్లా సోమలయ్య, పిండిప్రోలు రామచంద్రయ్య, దీకొండ లక్ష్మినారాయణ, అంకయ్య, రామకృష్ణ,గోలి చిన వెంకటేశ్వర్లు, దీకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో స్వామి అమ్మవారికి సుప్రభాతసేవ ఆరాధన

*హుజూర్‌నగర్‌రూరల్ మే 5 ప్రభాతవార్త*
మండలంలోని బూరుగడ ్డ గ్రామంలో వేంచేసియున్న ఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో వైశాఖ మాస శుక్రవారం పౌర్ణమి సందర్భంగా స్వామివారికి అమ్మ వారికి ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, పచామృతాలతో అబి ిషేకము, అలంకరణ, సహ్ర సకుంకుమార ్చన, ఆరగింపు, మంగళ ాశాసనం, తీర్థప్రసాద వినియోగం కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఆలయ కార్యనిర్వహణఅధికారి ఎంపి లక్ష్మణరావు, ధర్మకర్తలు, ఆలయసిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జైవీర్



పెద్దవూర, మే 5 (ప్రభాతవార్త):
తమ్మడపల్లి గ్రామంలో శుక్రవారం రాములవారి కళ్యాణ మహోత్సవం, ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువకులు కుందూరు జైవీర్‌రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువకులు కుందూరు జైవీర్‌రెడ్డి గుడి నిర్మాణానికి రూ.1,00,000, మాజీ జెడ్పీటిసి వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి రూ.50వేలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి రూ.20వేలు విరాళం ఇవా్వరు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పెద్దవూర కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పప్పు గిరి, కోట నాగిరెడ్డి, కొత్తలూరు సర్పంచ్ నులక శోభరమణారెడ్డి, మాజీ సర్పంచ్ వద్దిరెడ్డి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ యూత్ నాయకులు కర్ణ కార్తీక్‌రెడ్డి, నులక సిద్దు, గుర్రంపోడు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కర్ణ గురువారెడ్డి, నాగార్జునసాగర్ మున్సిపల్ చైర్మన్ కర్ణ అనుషశరత్‌రెడ్డి, కమిటీ మెంబర్స్ కూన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కర్ణ దామోదర్‌రెడ్డి, గుంటక అరుణ్‌కుమార్‌రెడ్డి, నులక దేవేందర్‌రెడ్డి, గుంటక గోవిందరెడ్డి, గుంటక సుధాకర్‌రెడ్డి, కర్ణ కొండారెడ్డి, కూన్‌రెడ్డి నారాయణరెడ్డి, కర్ణ గోవిందరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, మే 05, (ప్రభాతవార్త):



గుర్రంపోడ్ మండల పరిధిలోని కోయిగూరోనిబావి ఎంపిటిసి పురం హేమలత వేణుగోపాల్ కుమార్తె పల్లవి కుమారుడు లోకేష్‌లకు నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం దర్వేశిపురంలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో జరగగా ఆ మహోత్సవానికి ఎంపిపి ఫోరంజిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, జిల్లా సీనియర్ నాయకులు పోలేని ముత్యాలు, మాచిన కొండల్ రెడ్డి, ఎస్.కె. హుస్సేన్, శివర్ల శ్రీను, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీ మరియు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించిన విఓఏలు

నకిరేకల్, మే 5, (ప్రభాతవార్త):
నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో విఓఏల రాష్ట్ర యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారానికి 19 రోజులుగా చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈ రోజు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో కట్టంగూర్, చిట్యాల, నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి మండలాల 5 మండలాల విఓఏల నిరసన ర్యాలీ, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులతో పాల్గొని వారి సమస్యల పరిష్కారం అయ్యే వరకు పూర్తి మద్దతు ఉంటుందని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దైద రవీందర్ భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి సింగిల్ విండో చైర్మన్ బొళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బలి నరసింహారెడ్డి, నకిరేకల్ విఓఏల సంఘం అధ్యక్షురాలు లలిత, కట్టంగూర్ విఓఏల సంఘం అధ్యక్షురాలు నాగమణి,



కేతేపల్లి విఓఏల సంఘం అధ్యక్షుడు భద్రయ్య, చిట్యాల విఓఏల సంఘం అధ్యక్షురాలు సువర్ణ, శాలిగౌరారం విఓఏల సంఘం అధ్యక్షురాలు రేణుక, యం.డి యూసుఫ్, దీకొండ ధనమ్మ, చెనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక నక్షత్, పందిరి సతీష్, నల్లగొండ మహేష్, నల్లగొండసాయి మరియు 5 మండలాల విఓఏలు మహిళా విఓఏలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి.కోటిరెడ్డి

గుర్రంపోడ్, మే 05, (ప్రభాతవార్త):



గుర్రంపోడ్ మండలం జిన్నాయిచింత గ్రామవాస్తవ్యులు పొనుగంటి అర్జున్‌రావు (పిఏసిఎ డైరక్టర్) పుత్రిక కృతి మొదటి పుట్టిన రోజు వేడుకలకు నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి. కోటిరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వీరితో పాటు గుర్రంపోడ్ జెడ్పీటిసి గాలి రవికుమార్ గౌడ్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు వెలగపూడి కమలాకర్‌రావు, తిరుమలగిరి సాగర్ మండలం ఎంపిపి భగవాన్ నాయక్, పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ ఆర్‌కె. రమావత్ మోహన్‌నాయక్, గుర్రంపోడ్ సర్పంచ్ సయ్యద్ మియా, గుర్రంపోడ్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రావులపాటి భాస్కర్. కొప్పోలు సర్పంచ్ లింగారెడ్డి, చామలోనిభావి సర్పంచ్ రామలింగం, మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్ యాదవ్, తానేధార్‌పల్లి సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఘనిరాంతండా సర్పంచ్ దత్రు నాయక్, మండల బిఆర్ఎస్ నాయకులు పోతుగంటి నరసింహారావు, ముక్కామల సర్పంచ్ గోన నరేందర్‌రావు, చిన నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతికి నిరాకరించిన సిసిఐ సెంటర్

### ...ఆగ్రహించిన లారీ యజమానులు, డ్రైవర్లు

చింతపల్లి,5మే,(ప్రభాతవార్త):
చింతపల్లి మండల కేంద్రంలో ఐకెపి సెంటర్‌లలో ధాన్యం ఎగుమతి చేసుకుని దిగుమతికి శ్రీవెంకటసాయి ఇండ్రస్టియల్ సిసిఐ సెంటర్‌లో దిగుమతి చేసుకోకుండా ఇండస్ట్రీయల్ యాజమాన్యం కాలయాపన చేస్తూ, ఐకెపి సెంటర్‌ల నుండి వచ్చిన ధాన్యం మేము కొనుగోలు చేయడంలేదని లారీలు దిగుమతి చేసుకోవడం జరగదని చెప్పడంతో ఆగ్రహించిన
లారీ యజమానులు, డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. ఉన్నతాధికారులు శ్రీవెంకటసాయి ఇండ్రస్టియల్ సిసిఐ సెంటర్‌ను రద్దు చేయాలని,ధాన్యం దిగుమతి చేసుకోలేనివారు ఎందుకు సిసిఐ సెంటర్ పెట్టుకోవాలి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ గేటుముందు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న డిటి సిహెచ్ హనుమంత్ శ్రీనివాస్‌గౌడ్, అబిద్, స్థానిక ఎంఆర్‌వో విశాలాక్షి చొరవతీసుకుని సిసిఐ సెంటర్‌వారితో మాట్లాడి లారీల దిగుమతికి అనుమతించడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో



పిఏసిఎస్ సిఈవో రాజశేఖర్,వెంకటరెడ్డి,,ఏఈవో నర్సింహ, షాబుద్దిన్, యాసిన్‌బాబా,గౌస్, ముషవర్, రాములు, వెంకటయ్య,యాదయ్య, జానీ,జావీద్, ఇమామ్, సాలయ్య, ఖసీం, నరేష్,
జాంగీర్ ,తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధజయంతి వేడుకలు

చింతపల్లి,5మే,(ప్రభాతవార్త):



చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో శుక్రవారం బుద్ద జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ పల్లె ప్రకృతివనంలో ఏర్పాటు చేసిన గౌతమబుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామ సర్పంచ్ పెంటమల్ల జంగయ్య ఘనంగా నివాళులర్పించారు. అలాగే జల దినోత్సవం సందర్భంగా న్యూట్రిషన్ పార్కులో ఉన్న పూల మొక్కలకు,పండ్లమొక్కలకు నీరు పోసి ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి.అయోధ్య, కె.రాములు, సిహెచ్ పార్వతమ్మ, జంగయ్య,గ్రామ యువకులు ,ప్రజలు పాల్గొన్నారు.

## బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త :



ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న బొడ్రాయి నూతన ప్రతిష్ట మహోత్సవాల్లో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కంఠమహేశ్వరస్వామి ఉత్సవాల్లో కూడా పాల్గొని పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గ్రామాల్లో నిర్వహించే బొడ్రాయి గ్రామదేవతల పండుగలలో ప్రజలు భక్తి, ప్రభుత్వలతో పాల్గొని సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. ఆమె వెంట సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, అఖిలపక్ష నాయకులు, తదితరులు ఉన్నారు.

## భగవాన్ సాద్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన

చందంపేట,5మే,(ప్రభాతవార్త):
చందంపేట మండలం కొత్త తెల్దేవరపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన భగవాన్ సాద్ మహారాజ్(భగవాన్ బావోజి) విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి గ్రామ పెద్దల ప్రత్యేక ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ పెద్దలు ఎంపిపి జాన్ యాదవ్ , మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్‌లు హాజరయ్యారు. పూజారి గిరిజన సాంప్రదాయ పద్ధతిలో



ప్రత్యేక పూజలు చేసి అతిథులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భిన్నమైన సంస్కృతి సాంప్రదాయాలను అనుసరిస్తూ ప్రత్యేక జీవన విధానం కలిగిన గిరిజన సమాజంలో దేవిదేవతల ఆరాధనలు అత్యంత ప్రాచీనమైనవని,ఎంతో వైశిష్టం కలిగినవని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ పాపానాయక్,బాలు నాయక్, మహాలక్ష్మయ్య ,మాజి ఎంపిటిసి పిక్కానాయక్, ఎంపిటిసి బిక్కునాయక్, సేనావత్ భరత్, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సబ్‌రిజిస్ట్రర్ మహేందర్‌రెడ్డికి సన్మానం

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నూతన సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌రెడ్డిని మోత్కూరు రియల్‌ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్‌అలీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండారు వేణు, ఎం.డి.సమీర్, కారుపోతుల వెంకన్న, బయని రాజు, అన్నెపు నరసింహ, దామారోజు సోమలింగాచారి, మహమ్మద్‌ఖాసీ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## భట్టీ పాదయాత్రకు ఘనస్వాగతం పలికిన పోచంపల్లి కాంగ్రెస్ దండు

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర భువనగిరి నియోజకవర్గంలోని బీబీ నగర్ మండలం నుండి పోచంపల్లి మండలానికి చేరుకుంది. మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామానికి పాదయాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పోచంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున హాజరై పాదయాత్రకు స్వాగతం పలికారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం నుండి పట్టువస్త్రాలు సమర్పణ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



హైద్రాబాద్ చైతన్యపురిలోని శ్రీకుసగుండ్ల ఫణిగిరి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం నందు నిర్వహించే జయంతి ఉత్సవాల సందర్భంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట నుండి పట్టు వస్త్రములను యాదాద్రి ఆలయ కార్యనిర్వహణాధికారి గీతరెడ్డి సమర్పించారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హరిశంకర్‌ను ఆహ్వానించిన ఉత్సవకమిటీ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల కేంద్రంలో జరిగే బొడ్రాయి ప్రతిష్టపాన కార్యక్రమానికి హరిశంకర్ గౌడ్‌ని ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్టపాన కొరకు రూ.50వేలు విరాళమును గ్రామసర్పంచ్‌కి, అఖిలపక్ష నాయకులకు బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోగే నగేష్, అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, కోరే బిక్షపతి, లోడే వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు

# ప్రభుత్వం స్పందించి జీపీ కార్యదర్శుల సమ్మె విరమింపజేయా

మోత్కూరు, ప్రభాతవార్త :



ప్రొబేషన్ కాలం ముగిసినందున జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జేపీఎస్)లను రెగ్యులరైజ్ చేస్తూ వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా ప్రభుత్వం స్పందించి సమ్మె విరమింపచేయాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2019 ఏప్రిల్ నుండి వివిధ గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్నారని, నోటిఫికేషన్ ప్రకారం వారి ప్రొబేషన్ కాలం గత ఏడాది ఏప్రిల్ నాటికే పూర్తి అయ్యిందని పేర్కొన్నారు. అయిన మరో ఏడాది పెంచుతూ ప్రభుత్వం జీవో ఇచ్చిందని, ఈ గడువు కూడా గత నెల 11వ తేదీన ముగిసిందని అన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ ఉండకూడదని చెప్పిన ముఖ్యమంత్రి జేపీఎస్‌ల నాలుగేండ్ల ప్రొబేషన్ గడువు పూర్తి అయినప్పటికి రెగ్యులర్ చేయకపోవడం సరికాదని, స్థానిక సంస్థల్లో వారి పాత్ర కీలకమైందని, వారి న్యాయమైన డిమాండ్‌లపై ప్రభుత్వం స్పందించి సమ్మె విరమింపచేయాలని కోరారు.

## చేనేత కార్మికుల దీక్షకు సంఘీభావం తెలిపిన గూడూరు నారాయణరెడ్డి

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో చేనేత కార్మికుల సమస్యలపై దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి విచ్చేసి కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ .. చేనేత కార్మికులకు చేనేత బంధు ఇవ్వాలని, చేనేతలకు ఇప్పుడున్న వార్పు కూలీపై నాగులు వేల రూపాయలు పెంచాలని, ఇళ్ళు లేని ప్రతి చేనేత కుటుంబాలను గుర్తించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, సహకార సంఘ ఎన్నికలను నిర్వహించి సంఘాలను బలోపేతం చేయాలని, జియోట్యాగ్ కలిగిన చేనేత కార్మికులకు వయస్సుతో సంబంధం లేకుండా రూ.5లక్షల భీమా అమలు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికులకు రూ.1.50 లక్షలు కాకుండా రూ.5లక్షల పరిహారం ఇవ్వాలని బిజేపీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి తన స్వంత వ్యాపారాలు తప్ప చేనేతల సమస్యలు



పట్టించుకోలేదని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ఏనాడు కూడా మాట్లాడలేని ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి ఉన్న ఒక్కటే లేకున్న ఒకటేనని అన్నారు. చేనేతల సమస్యలపై వారితో కలిసి పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా కర్నాటి పురుషోత్తం, అధ్యక్షులు వేశాల మురళి, పద్మశాలి కార్మిక సంఘం అధ్యక్షులు మెరుగు శశికళ, బిజేపీ నాయకులు గంజి బస్వాలింగం, సంఘం మాజీ అధ్యక్షులు భారత వాసుదేవ్ పాల్గొన్నారు.

## ప్రీమియర్ ఎక్స్‌ప్లోజిక్స్ లిమిటెడ్ కంపెనీలోని కార్మికులకు వేతనాలు పెంపు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

ప్రీమియర్ ఎక్స్‌ప్లోజిల్స్ లిమిటెడ్ కంపెనీలో 11వ వేతన ఒప్పందం గురించి టీఆర్ఎస్‌కేవీ యూనియన్ (అధికార యూనియన్) అధ్యక్షులు గొంగిడి మహేందర్‌రెడ్డి ఫ్యాక్టరీ గేట్ మీటింగ్‌లో మాట్లాడుతూ .. గతంలో జరిగిన ఒప్పందాల కంటే మెరుగైన ఒప్పందం జరుగుతుందని, కార్మికుల ఆమోదంతోనే సంతకాలు చేస్తాం అని, గతంలో ఇతర యూనియన్ 9 ఒప్పందాలలో రూ.9వేల వేతనం పెంచగలిగితే .. 10, 11 వేతన ఒప్పందం 2 ఒప్పందాలలో రూ.11,500 టీఆర్ఎస్‌కేవీ యూనియన్ పెంచిందని, గతంలో ఏ ఒప్పందంలో కూడా 20 నెలలు పట్టిందని, కానీ మేము చేసిన 11వ ఒప్పందం 12 నెలలోనే పూర్తి చేశామని అన్నారు. మా యూనియన్‌కు మద్దతు ఇచ్చిన ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు ప్రకాష్‌గౌడ్, ఆ యూనియన్ నాయులు రాజిరెడ్డి, సిద్ధులులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అండర్ ఒప్పందాల విషయాలను వివరించారు. ప్రతి కార్మికుడికి రూ.5,200 పెంపు, సర్వీసు వెటేజ్ ఒక సంవత్సరానికి రూ.30 శాతం, 34 సంవత్సరాల సీనియర్‌కు వేతనం రూ.6,251 అని వివరించారు. అదేవిధంగా ఎల్‌టీసీ టూర్ అలవెన్స్‌ క్రింద రూ.750, ఫెస్టివల్ అడ్వాన్స్ రూ.2,500లు, ట్రైనీ కార్మికుడికి జీతం రూ.3వేలు పెంపు, ఈ కంపెనీలో



పనిచేసే కార్మికుడు చనిపోతే అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.15వేలు గ్రాంట్‌గా ఇవ్వబడుతుందని, ఇది కొత్తగా తీసుకురావడం జరిగిందని, అగ్రిమెంట్ వర్తించని 7 కార్మికులకు 60 శాతం అలవెన్స్‌తో పాటు అదనంగా బేసిక్‌లో రూ.600లు కలపడం జరుగుతుందని, నష్టపోయిన కార్మికులు ఏస్కేల్ ఎక్స్‌చేంజ్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌కేవీ వర్కింగ్ ప్రెసిడెంట్ జీ.రమేష్, ఐఎన్‌టీయూజీ జనరల్ సెక్రటరి పీ.రాజిరెడ్డి, టీఆర్ఎస్‌కేవీ యూనియన్ జనరల్ సెక్రటరి పీ.ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్యదర్శుల సమ్మెకు టీపీఎస్ఎఫ్ నాయకుల మద్దతు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



జేపీఎస్ అండ్ ఓపీఎస్‌లను రెగ్యులర్ చేయాలని గత ఎనిమిది రోజులుగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శాంతియుతం నిరవధిక సమ్మెకు మద్దతుగా జిల్లా టీపీఎస్ఎఫ్ నాయకులు హాజరుయ్యారు. వంట వార్పు ప్రోగ్రాం నిర్వహించి, జూనియర్ కార్యదర్శులను, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని అన్నారు. ఈ ప్రోగ్రాంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష స్వాములకు అన్నదానం నిర్వహించిన గట్టు తేజస్వి నిఖిల్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం చోక్లా తండా, పెద్దతండా, రాంపూర్ తండా గ్రామాలలోని హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములకి అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ యువ నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్ శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చోక్లా తండా సర్పంచ్ సరితా రామోజీ నాయక్, మాదాపూర్ మాజీ సర్పంచ్ హరినాయక్, మాదాపూర్ ఉపసర్పంచ్ సీతరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ చింతపండు చంద్రమౌళి, మహదేవుని భాను, పనగట్ల శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అటవీ ఉత్పత్తుల ద్వారా రైతులకు అధిక లాభాలు

గుండాల ప్రభాతవార్త:

మండల పరిధిలోని మసాన్‌పల్లి గ్రామంలో తియ్యటి తేనె ఫెడ్ హనీ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో రైతు ఆసక్తి సంఘాలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాబోయే కాలంలో రైతులు సంఘటితంగా ఉంటేనే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. రైతులు ఆర్థిక పరంగా, సామాజికంగా అభివృద్ధి చెందినపుడే రైతు రాజయ్యే అవకాశ ఉంటుందని, సుస్థిరాభివృద్ధిని సాధించడం కోసమే రైతులకు ఐకమత్యం అవసరం, రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రోత్సాహంతో రైతులకు వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు, పరికరాలు, అడుగు మందులు, పురుగు మందుల కంపెనీ ద్వారా కొని వాటి ద్వారా వచ్చే ఆదాయంతో రైతులకు ఆర్థికంగా, సామాజికంగా మెరుగైన సేవలు అందించవచ్చని ఎఫ్‌పిఓ డైరెక్టర్ భట్టు కొండల్‌రావు అవగాహన కల్పించారు. ఇన్పుట్ మార్కెటింగ్, అవుట్ పుట్ మార్కెటింగ్,



వ్యాల్యూయాడెడ్ సేవల గురించి ఎఫ్‌పీఓ, సీఈఓ చంద్రశేఖర్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ రోహిణి, సింగిల్ విండో డైరెక్టర్ పాలడుగు ఐలయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుడు మదన్మోహన్‌రెడ్డి, రైతులు పాలడుగు ఎల్లయ్య, యాదయ్య, ఫీల్డ అసిస్టెంట్ యాదయ్య, బత్తిని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

గిరిజన ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం రోజున తుర్కపల్లి మండలం యాదాపూర్ గ్రామంలోని శ్రీ సాయి గార్డెన్స్‌లో బిఆర్ఎస్ గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, డిసిసిబి చైర్మన్ గుంగిడి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్



కొమ్మిరిశెట్టి నరసింహులు, సరపంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, టిఆర్ఎస్ యువ నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, ఉపసర్పంచ్ సీతరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, భీమా సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కారోబబర్లు, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా ప్రత్యేక హోదా కల్పించి కనీస వేతనం 21,500 ఇవ్వాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి 51 జీవో అనుసరించి కేటగిరీగల వారీగా హోదా కల్పించి కనీస వేతనం రూ.15,500 ఇవాళ్లని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి గ్రామపంచాయతీ నిధుల నుండి కాకుండా నేరుగా వేతనాలు ప్రభుత్వమే సిబ్బంది అకౌంట్‌లో వేయాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ సిబ్బంది ఎవరైనా మరణిస్తే వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటగిరి లక్ష్మీనరసింహాస్వామి కళ్యాణ మహోత్సవం

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వమించి మండపానికి తీసుకొని వచ్చి కళ్యాణ తంతును వేద బ్రాహ్మణులు మంత్రోచరణాలతో వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని బిజెపి నాయకుడు కర్రే రాజ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద బ్రహ్మణులు రమాకాంత్‌శర్మ, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, జెడ్పివైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, సర్పంచ్ కల్లూరి



ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, తహాసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ మానే ఉమాదేవి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**-కళ్యాణోత్సవంలో పాల్గొన్న నాయకులు**

శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి, మీడియా కన్వీనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలరాజ్, బొమ్మలరామారం పిఎసిఎస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సన్నిధిలో వైభవంగా అష్టోత్తర శతాఘతభిషేకం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త :



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వా వారి దేవస్థానంలో శుక్రవారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు అష్టోత్తర శతాఘతభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని పంచాయతీ కార్మదర్శిల మండల అధ్యక్షుడు దారం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ధర్నా ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రజా కళాకారులు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్‌రెడ్డి, శ్రీనివాస్, లలయ్య, జ్యోతి, కొండయ్య, మని ప్రసాద్, బాలరాజు, శిరీష, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపురంలో ఘనంగా ఉప్పల సిద్ది లింగం పెళ్లిరోజు వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి, రఘునాధపురం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవన నిర్మాణ అధ్యక్షులు, దాత, ఆధ్యాత్మిక చింతన, సేవలో ముందుండే ఉప్పల సిద్ధి లింగం రాణి దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రఘునాధపురం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో గ్రామ శాఖ అధ్యక్షులు గందె శంకర్ ఆధ్వర్యంలో సంఘం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ కుటుంబ సభ్యులు, పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసిన సిద్ధి లింగం దంపతులు పూలమాలలు వేసుకుని శ్రీ వాసవి అమ్మవారి ముందు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు శాలువలు, బహుమతులు, బొకేలతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సామూహికంగా భోజనాలు చేసి సంతోషంగా గడిపారు

# ఎస్సైని సన్మానించిన తహసిల్దార్ పొదిల రవికుమార్

రాజాపేట ప్రభాతవార్త:



మండల ఎస్సై జి.శ్రీనివాస్‌రెడ్డి బదిలీపై బొమ్మల రామారంకు వెళుతున్న సందర్భంగా శుక్రవారం తహసిల్దార్ పొదిల రవికుమార్, ఆర్ఐ ప్రభుదాస్‌లు సన్మానించారు. సుమారు రెండు సంవత్సరాల పాటు మండలంలో సేవలందించి లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్‌లో పెట్టిన సందర్భంగా తహసిల్దార్ ఎస్సైని అభినందించారు. శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి దశమ వార్షిక మహోత్సవాలు

హాలియా, మే 5, (ప్రభాతవార్త):

హాలియాలోని స్వయం భూ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం దశమ వార్షిక మహోత్సవాలలో భాగంగా శుక్రవారం రె ండో రోజు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. విశ్వక్షేణ అరాధన, పుణ్యాహవాచనం, కంకణ దారణ, అష్టాక్షరి, మూలమంత్ర హోమం, అనంతరం కల్యాణం నిర్వహించారు. ఈ నెల 6న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి మహాపూర్ణాహుతిచ నవ కళశాభిషేకం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాంచరాత్ర అగమ పండితులు శేషభట్టర్, సంతోష్కుమారచార్యులు, విజయనరసింహాచార్యులు, మల్లికార్జున, రవీందర్, భాగ్య, చంద్రకళ, హేమలత తదితరులు ఉన్నారు.



# బిజెపి కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో రాస్తారోకో

మాడ్గులపల్లి, మే 5 (ప్రభాతవార్త)



మాడ్గులపల్లి మండలం చెర్వుపల్లి గ్రామానికి సంబంధించిన ఐకెపి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అవతవకలపై, అదేవిధంగా సీరియల్ ప్రకారం ముందుగా ధాన్యం పోసుకున్న రైతుల ధాన్యం కాంటా వేయకుండా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తల ధాన్యం వెనుక వచ్చినగాని కాంటా వేస్తున్నారని రైతులు అధికారులు ప్రశ్నించగా స్పందించకపోవడంతో శుక్రవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో హైవేరోడ్డుపై ధర్నా చేశారు. వ్యవసాయ అధికారులు వచ్చి సీరియల్ ప్రకారం కాంటా పెడతామని, అదేవిధంగా ధాన్యం తూకంలో తేడా లేకుండా చూస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈకార్యక్రమం బిజెపి కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిలమల సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ధర్నాలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జాన్‌రెడి , రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రంలో శుక్రవారం 137వ మేడే వారోత్సవాల్లో భాగంగా నూతనంగా నిర్మించిన సిపిఐ(ఎం) జెండాను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికులు, కర్షకులు నిరంతరం శ్రమ చేసే కార్మికులు కష్టజీవులు, ఉద్యోగ కార్మికులు అమెరికా దేశంలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానం వద్దని 8 గంటల పని విధానం కావాలని శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తున్న వారిపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో వారి రక్తంతో ఎరుపెక్కిన జెండాని ఎర్రజెండాయని ఆయన అన్నారు. నేడు పాలకులు పేద ప్రజలకు సంక్షేమ పథకాల అందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి మూడు రూ.లక్షలు ఇవ్వాలని అన్నారు. ప్రతి గ్రామానికి డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు.



రాజాపేట పట్టణంలో ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి బబ్బూరి శ్రీనివాస్, నాయకులు కటికల రామచంద్రము, పబ్బోజు రాధమ్మ రాజు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కళ్లేపల్లి బంగారు మైసమ్మ దేవస్థానం చైర్మన్‌గా ధీరావత్ బాషానాయక్



దామరచర్ల మే 5 (ప్రభాతవార్త)

గిరిజనుల ఆరాధ్యదైవంగా విరాజిల్లుతున్న మండలంలోని కళ్లేపల్లి బంగారు మైసమ్మ దేవస్థానం నూతన పాలక వర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవస్థానం ఈవో కొండారెడ్డి, ఇన్‌స్పెక్టర్ రమేష్‌ల ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గం ఎన్నికల్లో చైర్మన్‌గా ధీరావత్ బాషానాయక్‌ను ఎన్నుకున్నారు. వంశపారంపర్య పూజారుల్లో బాషానాయక్ ఒకరుగా ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే భాస్కర్‌రావు, డిసిసి ప్రెసిడెంట్ కేతావత్ శంకర్‌నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై కొత్త పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి దీరావత్ నందిని, జడ్‌పిటిసి ఆంగోతు లలిత, సర్పంచ్ మాలోతు జనా ర్దన్, ఎంపిటిసి శారద పాచ్యునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలుగౌడ్ జన్మదిన వేడుకలు

కట్టంగూర్, మే 5 (ప్రభాతవార్త)



పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ తదితరులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటిసి తరాల బలరామ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువ కావాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం పెద్దఎత్తున అభిమానులు పెద్ది బాలుగౌడ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలు, బొకేలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మల్లారం సర్పంచి దాసరి సంజయ్, గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్, వనం దుర్గయ్య, మల్లెబోయిన కృష్ణ, బొల్లెద్దు యాదయ్య, నోముల వెంకటేశ్వర్లు, అంతటి శ్రీనివాస్, రెడ్డిపల్లి మనోహార్, మేకల రమేష్, రాచకొండ యాదయ్య, కానుగు లింగయ్య, జిల్లా యాదయ్య, మునుగోటి ఉత్తరయ్య, ఐతగోని సైదులు, పొడిచేటి సైదులు, అంతటి నగేష్, పోగుల అంజయ్య, పులిగిల్ల వెంకన్న, పోగుల తిరుమలేష్‌గౌడ్, పోగుల సాయికుమార్, మేకల నాగరాజు, బొల్లెద్దు నర్సింహ, గోగు బాలసైదులు, గోగు సైదులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చేయూత

డిండి, మే 5 (ప్రభాతవార్త)



డిండి మండలకేంద్రానికి చెందిన కంపిలి కుమార్ ఇటీవల మృతిచెందడంతో డిండి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అంద జే శారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పోలం శ్రీనివాసులు, లక్ష్మణ్, శ్రీనయ్య, రాములు, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుండిపడి గీత కార్మికునికి గాయాలు

కట్టంగూర్, మే 5 (ప్రభాతవార్త)

ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన సంఘటన కట్టంగూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈప్రమాదానికి సంబంధించి బాధిత కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గాధగోని అంజయ్య గౌడ్ అనే గీతకార్మికుడు రోజువారి కార్యక్రమంలో భాగంగా తాటి చెట్టుని ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలు జారటంతో తాటి చెట్టు కింద పడ్డాడు. ఇది గమనించిన కొంతమంది సహాయంతో అతని కుటుంబ సభ్యులు నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు నిరుపేద కుటుంబానికి చెందిన అంజయ్య గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని కట్టంగూరు గీత పారిశ్రామిక సొసైటీ చైర్మన్ కొంపెల్లి యాదయ్యగౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో స్టడీ మెటీయల్స్ అందజేత

చౌటుప్పల్, మే 5 (ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా తరగతులను సామాజిక వైద్య అదికారి బడుగు శ్రీరాములు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి ఉచితంగా సమకూర్చిన స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ప్రతి విద్యార్థి కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గోశిక బాలనర్సింహ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివభక్త మార్కండేయ స్వామి ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహ, బావనారుషి కళానికేతన్ ఉపాధ్యక్షులు బడుగు బాలరాజు, దుర్గా ఉత్సవ కమిటీ గౌరవ అధయ క్షులు గోశిక బాలరాజు, గోశిక భాస్కర్ తదితరులున్నారు.

# నూతన బొడ్రాయికి ఎమ్మెల్సీఎంసీ కోటిరెడ్డి భూమిపూజ

హాలియా, మే 5, (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం చింతగూడెం గ్రామంలో సర్పంచ్ అహ్వానం మేరకు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి భూమిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి నూతన బొడ్రాయి భూమి పూజ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, తిరుమలగిరి మండల ఎంపీపీ భగవాన్‌నాయక్, చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కూరాకుల లింగమ్మ, యల్లమ్మ, యాదయ్య, వద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గోన నరేందర్‌రావు, వర్రా వెంకట్‌రెడ్డి, అన్నెపాక శ్రీనివాస్, అదాస్ విక్రమ్, బొడ్డాయి దాత బైరెడ్డి కోటిరెడ్డి, అంజద్‌ఖాన్, బైరెడ్డి లింగారెడ్డి వెంకయ్య, గంగయ్య, సోమయ్య, సత్యనారాయణ, వెంకట్‌యాదవ్, రామయ్య, వెంకటయ్య, రవి, కోటేష్ తదితరులు ఉన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగు నింపేలా సంక్షేమ పథకాలు తెస్తాం

బీబీనగర్, మే 5 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా సంక్షేమ పథకాలను తీసుకువస్తామని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం గొల్లగూడెం, మగ్దుంపల్లి, చిన్నపలుగుతండా, పెద్ద పాలుగు తండా, గుర్రాల దండి, భట్టుగూడెం గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పాదయాత్రకు ప్రజలు అడుగడుగునా స్వాగతం పలుకుతూ మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అవసరమైనందున గుడ్డలను తయారు చేయడానికి నేతన్నలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చినట్లుగానే నేత మరమగ్గాలకు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలోనే నూలు వడికే చెరకు ఉందని, కాంగ్రెస్ పార్టీకి నేత అన్నలకు విడదీయని అనుబంధానికి ఇదే సంకేతం అన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన భూములను బలవంతంగా గుంజుకుంటే ఖబర్దార్ అని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికారంలోకి ఆరవడానికి దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని ఇచ్చిన హామీని విస్మరించి గత ప్రభుత్వాలు దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను బలవంతంగా గుంజుకుంటున్న కేసిఆర్ ప్రభుత్వాం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న మిగులు భూములు అన్నింటినీ పేదలకు పంచుతామన్నారు. అసైన్డ కమిటీలను తిరిగి పునరుద్దరణ చేస్తామని ప్రకటించారు. గీత కార్మికులు తాటి చెట్లు ప్రతి రోజు ఎక్కి, దిగడం వారికి పునర్జన్మనేని, ఇంతటి ప్రమాదకరమైన వృత్తిని కొనసాగిస్తున్న గీత కార్మికుల శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం ఏమి చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గీత కార్మకులకు ప్రమాద బీమా ప్రీమియం బద్ధులను ప్రభుత్వం పూర్తిగా చెల్లించి తాటి చెట్లు పైనుంచి పడిన కార్మికులకు ప్రమాద బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకుంటమన్నారు. గొల్ల, కురుమలకు పంపిణీ చేస్తున్న గొర్ల పథకం అవినీతి మయంగా మారిందన్నారు. లబ్ధిదారులు తనతో చెబుతున్నట్లు వెల్లడించారు. వేల మంది లబ్ధిదారులు డీడలు కట్టి ఏడాది దాటినప్పటికీ ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయడం లేదన్నారు. కొలువులు రాకుండా నిరుద్యోగులను మోసం చేస్తూ కేసిఆర్ ప్రబత్వం దుర్గార్గపు పాలన కొనసాగిస ఉతందన్నారు. దివంగత సిఎం వైఎస్ఆర్ సిఎంగా ఉన్న కాలంలో బునాదినాగి కాలువ పనులు మొదలు పెట్టినప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం పూర్తి చేయకపోవడం అసమర్థతకు నిదర్శనమన్నారు. బునాదిగాని కాలువ విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపధికన పూర్తి చేయలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆగమైపోయిందన్నారు. నాలుగు కోట్ల మందికి చెందాల్సిన సంపద కేసిఆర్ కుటంఉబంలో నలుగురు మాత్రమే దోపిడి చేస్తున్నారన్నారు. 2023-24 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదికారంలోకి తీసుకువచ్చి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడానికి విద్యార్థిలోకం నడుం బింగిచాలన్నారు. తెలంగాణ ప్రజల సందపన నాలుగు కోట్ల మందికి చెందకుండా దోపిడి చేస్తున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం త్వరలోనే జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే రాష్ట్ర భవితవ్యం ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి రాగానే నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రశ్న పత్రాలు లీకు కాకుండా





పకడ్బందీగా చర్యలు తీసుకుంటూ టిఎస్ఎస్పి ద్వారా పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. కేజి నుంచి పీజి వరకు ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా నిర్భంద విద్యను అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు మెరుగైన వైద్యం అందించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అద్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పోత్నాక్ ప్రమోద్‌కుమార్, తంగళ్లపల్లి రవికుమార్, పంజాల రామాంజనేయులు, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, చెరుకు అచ్చయ్యగౌడ్, బీస్కుంట్ల సత్యనారాయణ, బర్రె నరేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, బండారు ఆగమయ్యగౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, జిట్ట రజిత అమరేందర్‌రెడ్డి, గడ్డం బాలక్రిష్ణ, పంజాల వెంకటేశం, రాములు, రాజేందర్, గోపి, కడెం లతా రాజేష్‌బాబు, సుర్వి వేణు, రంగ గోపాల్‌గౌడ్, దేశ ముత్యాలు తదితరులున్నారు. అంతకు ముందు సిఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శుక్రంర 50వ రోజుకు చేరుకున్న సందర్భంగా బీబీనగర్ మండలం గొల్లగూడెం గ్రామ శివారులో పిసిసి జనరల్ సెక్రటరీ నూతి సత్యనారాయన ఆద్వర్యంలో డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కేక్ కట్ చేసి భట్టి విక్రమార్కకు తినింపించారు. మార్చి 16న పాదయాత్ర ప్రారంభమై మే 5వ తేదీకి 50 రోజులు పూర్తి చేసుకుంది.

### ధవాన్యాన్ని కొనుగోలు చేయాలి..

గొల్లగూడెం ఐకెపి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయకుండా ప్రభుత్వ ప్రదర్శించిన నిర్లక్ష్యానికి గాను తడిసిన ధాన్యం మొలకెత్తడంతో మొలకెత్తిని ధాన్యాన్ని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క శుక్రవారం సందర్శించి పరిశీలించారు. మహిళా రైతులు ధరావత్ మంతి, లక్ష్మీ, సక్రీలు తడిసిన ధాన్యంను ఆయనకు చూపించారు. కొనుగోలు కేంద్రానికి 300 బస్తాల ధాన్యం తీసుకొచ్చి 15 రోజులు అవుతున్నా కాంటా పెట్టలేదని, రోజు కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తిందని వాపోయారు. ప్రభుత్వంతో మట్లాడి ధాన్యంను కొనుగోలు చేయించాలని భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన



చౌటుప్పల్, మే 5 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తాళ్లసింగారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అనురాధ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద కల్పించిన ఏర్పాట్లు, కొనుగోళ్ల తీరును తెలుసుకున్నారు. వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ఎఓ నాగరాజు, ఎఇఓ వెన్నెల, సింగిల్‌విండో సిఇఓ రమేష్, సిబ్బంది తదితరులున్నారు.

# జూనియర్ సివిల్ జడ్జీకి స్వాగతం పలికిన బార్ అసోసియేషన్

చౌటుప్పల్, మే 5 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని జూనియర్ సివిల్ కోర్టు జడ్జీగా తాడూరు మహంతి వైష్ణవి నియమాకం కాగా శుక్రవారం కోర్టుకు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చం అందించి సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షలు వాకిటి నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి పాల రమేష్, బొమ్మ శశిదర్, ఆకిటి రంగారెడ్డి, గూడూరు మల్లారెడ్డి, శ్రీశైలం, శ్రీకాంత్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, జిల్లా రమేష్, జక్కర్తి శేఖర్, ఊడగు శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల సత్తిరెడ్డి, కానుగు వెంకటయ్య, బడుగు శ్రీకాంత్, మక్తల్ నర్సింహా, నాగరాజు, శ్రీశైలం, ఎండి.ఖయ్యూంపాషా, జంగయ్య, చంర్దబాబు, తదితరులున్నారు.

# ప్రజలు డయాగ్నోస్టిక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, మే 5 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు మెట్టు వద్ద డా॥ఉదయ్‌రెడ్డి, వినీలారెడ్డిల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కవచ్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను శుక్రవారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు డయాగ్నోస్టిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అత్యాధునికమైన యంత్ర పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్యులతో సేవలను అందించడం జరుగుతుందని సెంటర్ నిర్వాహకులు డా॥ఉదయ్‌రెడ్డి, వినీలా రెడ్డిలు తెలిపారు. ప్రజలకు ఎల్ల వేళల అందుబాటులో ఉంటూ అన్ని రకాల వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గూప్త, సింగిల్‌విండో మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్‌గటౌడ్, వాకిటి సత్యనారాయణరెడ్డి, నాయకులు గూడూరు నరోత్తంరెడ్డి, భాషబోయిన పెంటయ్య, చింతల సుదర్శన్‌రెడ్డి, బండమీది జంగయ్య, దేశం ముత్యాలు, కడెం చంద్రశేఖర్, వాకిటి శ్రీలత చంద్రశేఖర్‌రెడ్డి, శివగల్ల ఇస్తారి, కడెం పాండురంగం, భువనగిరి స్వామి, జల్లి అంజయ్య, మొలగరం పాండు, గాండ్ల బాలరాజు, బత్తుల శ్రీనివాస్‌గౌడ్, దూసరి మహేష్‌గౌడ్ తదితరులున్నారు.

# ఎల్‌ఓసి చెక్కు అందజేత

సంస్థాన్‌నారాయణపురం, మే 5 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామానికి చెందిన తీగల యాదమ్మ అనారోగ్యంతో నిమ్స్‌లో వైద్య సేవలు పొందుతుండగా, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.2 లోల ఎల్‌ఓసి చెక్కును ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపురం సర్పంచు మన్నె పుష్పలత చిత్రసేనారెడ్డి, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ మన్నె ఇంద్రసేనారెడ్డి, నాయకులు సిద్దగోని శ్రీనివాస్, నల్ల గణేష్ తదితరులున్నారు.

# భట్టి విక్రమార్కను ఘనంగా సన్మానించిన వర్గాలు

భువనగిరి, ప్రభాతవార్త :



సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర భువనగిరి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా భట్టి విక్రమార్కను ముస్లీం సాంప్రదాయ ప్రకారంగా టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీఉద్దీన్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ముస్లీం మైనార్టీల అభ్యున్నతి కోసం మైనార్టీల శాఖ నుండి అభిప్రాయం లేదా ఆలోచనలు కొన్ని అభిప్రాయాలను సూచించడానికి, రాష్ట్రంలోని ముస్లీం మైనార్టీలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నివేదిక సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోయాదాద్రి భువనరిగి జిల్లా మైనార్టీ శాఖ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ హమీద్, మొహమ్మద్‌ఛాంద్, షేక్ మజర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# అండర్‌పాస్ సమస్యలపై ఎమ్మెల్యేకు పట్టింపు లేదా





ఆలేరు, మే 5, (ప్రభాతవార్త): ఆలేరు మున్సిపల్ పరిధిలో అసంపూర్తిగా ఉన్న అండర్‌పాస్ నిర్మాణం పట్టింపు లేదా అని బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ మండిపడ్డారు. శుక్రవారం రోజున బీజేపీ ఆధ్వర్యంలో చేపడుతున్న అండర్‌పాస్ రిలే నిరాహార దీక్ష సంఘీబావం తెలుపుతూ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి అసంపూర్తిగా ఉన్న అండర్‌పాస్ నిర్మాణం చేపట్టకపోవడంతో పట్టణ ప్రజలు రైల్వే ట్రాక్‌ను దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయపడాల్సి పరిస్థితి నెలకొంది ఇటీవల ఇద్దరు మృతి చెందిన సంఘటన కూడా చోటుచేసుకోవడంతో మృతుల కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే పరామర్శించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో 36 రోజులుగా రిలే నిరాహార దీక్షను చేపట్టడంతో స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం, ఏంటని ప్రశ్నించారు. ఆలేరు ప్రజల సమస్యలను పరిష్కారం చేయలేనివారు ప్రతి శనివారం జరిగే ప్రజా దర్బార్ అని చెప్పుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్యలపై పరిష్కరించలేని వారు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో కూర్చున్న బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పులిపాలుపుల మహేష్, సిద్దులు, కటకం సత్యనారాయణ, కూర్చోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పడాల శ్రీనివాస్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, ప్రధాన కార్యదర్శి బందెల సుభాష్, కల్లెం రాజు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పెరపు ఆనంద్, వద్దేమాన్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి తోడ్పడాలి : ఎంపిపి



నాగారం మే 05 (ప్రభాతవార్త) మండల పరిధిలోని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు తలెత్తినప్పుడు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పంట నష్టం నమోదులో అవకతవకలు జరుగుతున్నాయని రైతులు ఆరోపించినట్లు తెలిపారు. పంట నష్టం నమోదు పారదర్శకంగా జరగాలని వ్యవసాయ అధికారికి సూచించారు. హరితహారంలో భాగంగా ఫణిగిరి, ఈటూరు రెవెన్యూ పరిధిలోని ఎస్ఆర్ఎస్పి కాలువ వెంట సంపద వనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్య మహిళ పథకం ద్వారా ప్రభుత్వ మహిళలకు ఉచితంగా 50 రకాల పరీక్షలు చేయిస్తుందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీకి అప్లై చేసుకున్న లబ్దిదారులు అప్లికేషన్ ఫామ్‌తో పాటు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ క్యాస్ట్ సర్టిఫికెట్లను మండల పశు వైద్యాధికారికి అందజేసి రూ.43750 లబ్దిదారుని అకౌంట్‌లో జమ చేయాలని అన్నారు. మండల పరిధిలోని లక్ష్మాపురం, పేరబోయినగూడెం గ్రామాలకు గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. సెర్ప్ ధాన్యం కొనుగోలు సెంటర్‌లో లారీల కొరత ఉందని లారీల కాంట్రాక్టర్‌తో మాట్లాడి లారీల కొరత తీర్చాలని అన్నారు. నాగారం మండల కేంద్రం నుండి రెండు కిలోమీటర్ల వరకు 8 కోట్ల 70 లక్షలతో మంజూరైనట్లు తెలిపారు. రైతులకు ఆయిల్ సాగుపై అవగాహన కల్పించి పంట నష్టం జారిన పడకుండా కాపాడుకోవాలని ఆదేశించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఎక్సైజ్ శాఖ అధికారులు గైర్హాజరు కాగా నాగారం, నరసింహులగూడెం, పేరబోయినగూడెం, డి.కొత్తపల్లి, వర్దాల, పసునూరు, మాచిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌లు గైరాహజరయ్యారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, వైస్ ఎంపిపి గుండకండ్ల మణిమాల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, సిడిపిఓ శ్రీజ, పంచాయతీరాజ్ డిఈ కొండయ్య, ఇరిగేషన్ డిఈ పిచ్చయ్య, డిప్యూటీ తహసీల్దార్ షాహినాబేగం, ఎంఈఓ బాలునాయక్, మిషన్ భగీరథ ఏఈ చందన, కరెంట్ ఏఈ మహేంద్రకుమార్, వైద్యాధికారి నగేష్, పశ్ర వైద్యాధికారి బత్తుల రవి, హార్టికల్చర్ మండల అధికారిణి స్రవంతి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులకు మద్దతు తెలిపిన ఎంపిపి, వైస్ ఎంపిపి



నాగారం (ప్రభాతవార్త) నాగారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శులు తలపెట్టిన సమ్మె 8వ రోజు ఎంపిపి కూరం మణి వెంకన్న, వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల సమ్మెకు మద్దతు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, సర్పంచ్ బిల్లా పుష్పమాల, కో ఆప్షన్ మెంబర్ బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ పూర్ణిమ జయంతి ఉత్సవాలు

తిరుమలగిరి (ప్రభాతవార్త) తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సామాజిక తెలంగాణ ఆధ్వర్యంలో బుద్ధ పూర్ణిమ, కారల్ మార్క్స్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ ఆనాడు పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేసి అంటరానితనాన్ని అణిచివేతను రూపుమాపిన మహోన్నత వ్యక్తులు బుద్ధుడని అన్నారు. కారల్ మార్క్స్ 105వ జయంతి గౌతమ బుద్ధుడు 2587 జయంతులను నిర్వహించుకోవడం ఎంతో సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో జంబు దీప రాష్ట్ర సమితి కన్వీనర్ పత్తెపురం యాదగిరి, సిపిఐ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి, మండల కార్యదర్శి శ్రీకాంత్, అశోక్, సత్తయ్య, సైదులు, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎగుమతులు వేగవంతం చేయాలి: తహసీల్దార్ శేషగిరిరావు



పెన్‌పహాడ్, మే 5, (ప్రభాతవార్త): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసిన ధాన్యాన్ని వేగవంతంగా ఎగుమతులు చెయ్యాలని తహసీల్దార్ శేషగిరిరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గాజుల మల్కాపురం, దూపహాడ్, మాచారం డిఆర్డీఏ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల దృష్ట్యా రైతులు ఇబ్బందులు పడకుండా కాంటాలు వేసిన ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం రాసులు తడవకుండా టార్పల్ పట్టాలను రైతులు కప్పుకోవాలని సూచించారు. తేమ శాతం ఉన్న దాన్యాన్ని కాంటాలు వేసి ఎగుమతులు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అజయ్‌నాయక్, ఏఈఓ మనోజ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు ఊట్కూరి మంజుల, సిబ్బంది వగ్గు సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు బయలుదేరిన టంగుటూరు గ్రామస్తులు



ఆలేరు, మే 5, (ప్రభాతవార్త): యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎరుకల నాంచారమ్మ జాతరకు ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామం నుండి ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ సహకారంతో శుక్రవారం రోజున జాతరకు టంగుటూరు ఎరుకల సంఘం నాయకులు కుటుంబ సభ్యులు బయలుదేరారు.

## వధూవరులను ఆశీర్వదించిన హరిశంకర్ గౌడ్



ఆలేరు, మే 5, (ప్రభాతవార్త): ఆలేరు మున్సిపల్ పరిదికి చెందిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు 5వ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి హంసిక స్థానిక పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున దినేష్ గార్డెన్‌లో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకకు బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరి శంకర్‌గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, బందల సుభాష్, చిక్క శ్రవణ్,సిద్దులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసమే సంక్షేమ పథకాలు: పుట్ట మల్లేష్



ఆలేరు, మే 5, (ప్రభాతవార్త): పేదల సంక్షేమం కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, కందుల శ్రీకాంత్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, కోఆప్షన్ నెంబర్ సీసా రాజేష్, బింగి రవి, బాలరాజు, చింతకింది మురళి, ఎగ్ర దేవదానం, ఆలేటి అనిల్, సీస ప్రవీణ్, పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, దయ్యాల సంపత్, బింగి గణేష్, ఎంఫ్టీ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



పెన్‌పహాడ్, మే 5, (ప్రభాతవార్త): మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులను శుక్రవారం ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు వారికి ఇచ్చిన ప్రతిపాదిక ప్రకారం పనులు పూర్తి చేసేలాగా సంబందిత అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జానీ వేగం ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి తహసీల్దార్ మాయాజాలం

## నాలా భూములను అగ్రికల్చర్ భూమిగా మార్చినవైనం

## రియల్టర్లకు అడ్డాగా మారిన చింతపల్లి రెవెన్యూ కార్యాలయం

<u>*చింతపల్లి,5మే,ప్రభాతవార్త:*</u>

చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామ శివారులో సర్వే నెంబర్464,465లలో సుమారు 14ఎకరాల 10గుంటల భూమి ఉంది. చింతపల్లి మండల పరిధిలో భూములకు అమాంతంరెక్కలు రావడంత ఇట్టి భూమిని2/1/2016న నాలా కన్వెన్సన్‌గా రికారు డ్ప్రకారం నంబర్ ఎఫ్3113/2015ఇట్టి భూమి నాలాగా మారింది. కొందరు రియల్టర్లు పాట్లు చేసి అమ్మకానికి పెట్టిన తరుణంలో అవి అమ్ముడుపోకపోవడంతో మరలా రియల్టర్లు వ్యవసాయ భూమిగా మార్చాలనే ఉద్దేశంతో ఎన్నో అక్రమాలకు అక్కడే బీజం పోసుకుంది. రియల్టర్లు వ్యవసాయ భూమిగా మార్చడానికి చింతపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో పన్నిన పన్నాగానికి ఎమ్మార్వో అప్పుడే గీసిన పద్మవ్యూహంలో నాలా భూమిని




వ్యవసాయ భూమిగా మార్చడానికి దారులు దొరుకుతాయని , దానికి అడ్డదారులే సులభంగా ఉంటాయని రియల్టర్లకు కూడా తెలిసిపోయింది. చట్టాన్ని చుట్టంగా చేసుకుని వంటపట్టించుకోని భారీ ముడుపులకు తెరలేపింది. ఇలాంటి తరుణంలో ఆ సమయం రానే వచ్చింది.

తేది 31/03/2021నాటికి నాలా భూమి కాస్తా వ్యవసాయ భూమిగా పురుడు పోసుకుంది. చింతపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయంలో జరుగుతున్న అక్రమాల గురించి చెవులు కొరుక్కోవడంతో రాయినిగూడెం సర్పంచ్ దూదిమెట్ల కళమ్మ విజయ్‌కుమార్ ఇంత అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టులో తక్షణమే చింతపల్లి మండల పరిధిలో జరిగిన భూ అక్రమాలపై కేసును దాఖలు చేయడం జరిగింది. హైకోర్టులో దాఖలు అయిన పిటీషన్ నెంబర్ 27391/2021పిటిషన్ అయిన దాఖలను, భూమికి సంబందించిన పత్రాలను స్థానిక ఎమ్మార్వో , ఆర్‌డివో, కలెక్టర్‌లకు అందించామని సర్పంచ్ తెలిపారు. ఇట్టి విషయంపై కోర్టులో విచారణలు జరుగుతుండగా , కోర్టు ఆదేశాలను దిక్కరించి రియల్టర్లు ఇచ్చే ముడుపుకులకు ఆశపడి వ్యవసాయేతర భూమిని కాస్తా వ్యవసాయ భూమిగా మర్చిందని తెలిపారు. ఎమ్మార్వో ఆధ్వర్యంలో రియల్టర్‌కు తక్షణమే పాస్ బుక్కులు జారీ అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు బంధు పథకం పేద ప్రజలకు అందని ద్రాక్షలా మారిందనే చెప్పాలి. అయితే రియల్టర్‌లు వ్యవసాయేతర భూమిని వ్యవసాయ భూమిగా మార్చిన వెంటనే రైతు బంధు పథకం కూడా అందించడం గమనార్హం. మండల ప్రజలు చింతపల్లి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ సంవత్సరాలుగా తమ భూములను వారసత్వ భూమిగా ఎక్కించుకోవడానికి వివిద భూ సమస్యలతో కాళ్ల చెప్పులు అరిగేలా తిరిగినాకాని రైతులకు న్యాయం జరగటంలేదు..కానీ రియల్టర్లు అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందించిన తక్షణమే వ్యవసాయేతర భూమిని వ్యవసాయ భూమిగా మార్చి రైతుబంధుకూడా అందిస్తుండటంతో మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 2సంవత్సరాలుగా హైకోర్టు ఆదేశాలను దిక్కరించి కోర్టునే తప్పుదోవ పట్టించే తీరుగా తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తుందని , చేసిన అనంతరం హైకోర్టు వాదోపవాదనలు వినిపించడానికి చింతపల్లి ఎమ్మార్వో తమ సొంత ఖర్చులతో లాయర్లను పెట్టుకుని తాను చేసిన అక్రమాలను కప్పి పుచ్చుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరంగా సాగించారనే చెప్పాలి. మరోపక్క రియల్టర్‌లు కూడా. ఏదేమైనా అధికారులు, వారు కలిసి చేసిన అక్రమాలను బయటికి పొక్కకుండా ఒక క్రిమినల్ లాయర్‌ని పెట్టుకోవడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. హైకోర్టు ఎమ్మార్వోకు తమ దగ్గర ఎలాంటి సంబందిత పత్రాలు ఉన్నాయో తక్షణమే సమర్పించాలని జారీ చేసిన ఆదేశాలను దిక్కరించి ,సంబందిత పత్రాలు పంపకుండా కాలయాపన చేస్తున్నట్లు ఆమె వివరించారు. దానికి

ఉదహరణగా చింతపల్లి మండలంలో జరగుతున్న భూఅక్రమాలే సాక్ష్యమ ని,ప్రతి ఒక్కరూ విమర్శించడం జరిగింది. చింతపల్లి మండలం రెవెన్యూ కార్యాలయంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా ఎమ్మార్వో వెనుక ఆ పెద్ద హస్తం ఎవరిదో తెలియక రైతులు బెంబేలెత్తిపోతున్నారు. గత 5సంవత్సరాలుగా ఒకే చోట తమ విధులు నిర్వహిస్తూ ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంతో మరింత ఆమె కు బలం చేకూరిందనే చెప్పాలి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం తక్షణం స్పందించి చింతపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో అక్రమాలను అరికట్టి రైతులకు. ప్రజలకు న్యాయం చేయాలని సర్పంచ్ ,ప్రజలు కోరుతున్నారు.


**తహసీల్దార్ విశాలాక్షి వివరణ:**

చింతపల్లి మండలం వింజమూరు గ్రామ శివారులో 464,465 సర్వే నెంబర్‌లో 14ఎకరాల 10గుంటల భూమి గతంలోనే వ్యవసాయేతర భూమి వ్యవసాయ భూమిగా మారింది. కానీ అప్పటి రాజస్వమండల అధికారి ప్రొసీడింగ్ సిఫారస్ జారీ చేశారు. ధరణి సమయంలో ఈ విషయం అప్‌డేట్ కాకపోవడం వల్ల పాస్‌బుక్కులు రావడం జరిగింది. దీనిపై డబ్ల్యూపి హైకోర్టు ద్వారా మాకు ఫిర్యాదు అందింది. వ్యవసాయ భూమిగా మారి పట్టా పాస్ బుక్స్ వచ్చినందున సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. వీటికి రైతుబంధుకూడా నిలుపుదల ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఈ సర్వే నెంబర్లపై రైతుబంధు నిలుపుదల చేయలేదు. వ్యవసాయేతర భూమిని వ్యవసాయ భూమిగా మార్చడానికి మాకు ఆదేశాలు లేనందున మేము సబ్మిట్ చేయలేకపోయాం. ఇప్పుడు మేము 14ఎకరాల 10గుంటల వ్యవసాయేతర భూమిగా మార్చడానికి కలెక్టర్‌కి ప్రోఫార్మాద్వారా రిపోర్టు సబ్మిట్ చేస్తాం. అదేవిదంగా రైతుబందు నిలుపుదల చేయడానికి వ్యవసాయ అధికారికి సూచనలు జారీ చేసి రైతుబంధు నిలుపుదల చేస్తాం.

# కళ్యాణం , రమణీయం, కమనీయం

<u>*త్రిపురారం, 5మే,ప్రభాతవార్త:*</u>

మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం శ్రీమాన్ చెరకుపల్లి కిరణ్‌కుమారాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సంజయ్ త్రిపాఠి పర్యవేక్షణలో శుక్రవారం అత్యంత వైభవోపేతంగా , కన్నులపండుగగా, శోభాయమానంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా వీక్షించేందుకు విచ్చేసిన వివిద మండలాల్లోని పరిసర గ్రామాలకుచెందిన అశేష భక్తజనకోటి సమక్షంలో వైభవంగా ఈ తిరుకళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆద్యంతం స్వామివారి కళ్యాణానికి సాంప్రదాయబద్ధమైన ప్రత్యేక అలంకరణతో ఏర్పాటుచేసిన ప్రత్యేక కళ్యాణ మండపానికి మంగళవాయిద్యాలు, మహిళల కోలాటాలమద్య దేవతామూర్తులను తరలించారు అనంతరం వేదపండితుల వేద మంత్రోచ్ఛరణల మద్య కంటికింపుగా, వీనుల విందుగా లోక కళ్యాణార్థం జరుపుకునే ఈ కళ్యాణ మహోత్సవ విశిష్టతను ,ప్రాశిష్టతను వివరిస్తూ , కలిగే ప్రయోజనాలను భక్తులకు వివరిస్తూ కళ్యాణ వేడుకలను వేదపండితులు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణమంతా కోలాహలంగా, బంధుమిత్రుల రాకతో ఆనందం,



ఆహ్లాదకర వాతావరణ నెల కొంది. అనంతరం దాతల స హ కార ంతో మహాన్నదాన ప్రసాద కార్యక్రమాలు నిర్వ హించారు. వేడుకలలో భాగ ంగా నిత్య హో మం ,సద స్య ం,నివేదన అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కళ్యాణ వేడుకలలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, కల్పన, పేలపోలు సత్యనారాయణ, సైదమ్మ, యాద నరసింహారావు, కీర్తి, బిట్టు నరసయ్య, చైతన్య దంపతులు ఇతర దంపతులు ప్రత్యక్షంగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజి ఎంపిపి మర్ల సుశీల, ఆలయ నిర్వహణ కమిటి సభ్యులతో పాటు గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, వెంకన్న, యాదవ్, మాశెట్టి మట్టయ్య, నరేష్, కోటిరెడ్డి, పాల్గొన్నారు.

# కంటివెలుగు వైద్యశిబిరాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



<u>*మాడుగులపల్లి, మే 5 ప్రభాతవార్త*</u>

మాడ్గులపల్లి మండల కేంద్రంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న కంటి వెలుగు ఉచిత వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా కంటివెలుగు వైద్యశిబిరాన్ని ప్రతిరోజు సగటున శిబిరానికి ఎంతమంది నేత్రపరీక్షల కోసం వస్తున్నారు. సరిపడా కంటి అద్దాలు అందుబాటులో ఉన్నాయా..ఈ శిబిరాల ద్వారా ప్రజలు ఇంకా ఎలాంటి సేవలను ఆశిస్తున్నారు తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏప్రిల్ 28న ప్రారంభమైన కంటి వెలుగు శిబిరం మే 12 వరకు కొనసాగుతుందని, ఇప్పటివరకు 5రోజుల్లో 939మందికి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి కలెక్టర్‌కు వివరించారు. ఎలాంటి పరిమితులు లేకుండా శిబిరాలకు వచ్చిన వారందరికీ మెరుగైన సేవలందించాలని, అవసరమైన వారికి తప్పనిసరిగా కంటి అద్దాలు అందించాలని కలెక్టర్ ఆదేశింఆరు. నిర్ధేశిత లక్ష్యానికి మించి కంటి పరీక్షలు నిర్వహించాలని, శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డా. శ్రీనివాస్‌తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల దీక్షలకు గూడూరు సంఘీభావం



<u>*బీబీనగర్, మే 5 ప్రభాతవార్త*</u>

బీబీనగర్ మండలంలో పనిచేస్తున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్దీకణకై గత 8 రోజులుగా చేపట్టిన దీక్షలకు శుక్రవారం బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి సందర్శించి సంఘీభావం తెలపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రొబేషన్ పీరియడ్ దాటినప్పటికీ ప్రభుత్వం వారిని రెగ్యూలరైజ్ చేయకుండా దాటవేసే దోరణితో పనిచేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అద్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, ఆముదాల రాజేందర్, నాషబోయిన సాయి, బర్ల ఐలయ్య, రాఘవాపురం సర్పంచు రక్తని స్వప్న కృష్ణ, బొర్ర వెంకటేశం, మైసయ్య, చంద్రయ్య, సంతోష్, జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు

# తడిసిన ధాన్యంను సైతం కొనుగోలు చేస్తాం

<u>*సంస్థాన్‌నారాయణపురం, మే 5 ప్రభాతవార్త*</u>

సిఎం కేసిఆర్ రైతుల పక్షపాతిగా ఉన్నాడని, అకాల వర్షాలకు తడిసిన ధాన్యంను సైతం కొనుగోలు చేస్తామని సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జనగాం, నారాయణపురం, గుడిమల్కాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి ధాన్యం రాసులను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, రైతులు తదితరులున్నారు. అదే విధంగా నారాయణపురంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిలా ్ల వ్యవసాయ శాఖ అదికారిణి కె. అనురాధ సందర్శించి పరిశీలించారు. కొనుగోలు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎఓ , గుడిమల్కాపురం సర్పంచు మన్నె పుష్పలత చిత్రసేనారెడ్డి, ఎఓలు రవితేజ, హాసిని, బిందు తదితరులున్నారు.